



19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

గురువారం 22 జనవరి 2026 పేజీలు 12




# మేడ్చల్ మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

- కార్యకర్తలే విజయానికి పునాది
- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి
- ప్రజల్లో ఉన్న నాయకులకే టికెట్లు
- పారదర్శక విధానం
- తొలి సమావేశంతోనే మేడ్చల్ కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్
- మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

**శామిర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 21):** మేడ్చల్ నియోజకవర్గంలోని ఎల్లంపేట మూడు చింతలపల్లి అలియాబాద్ మున్సిపాలిటీలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం బుధవారం అలియాబాద్‌లోని శుభం ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి మల్కాజిగిరి పార్లమెంట్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యం:**

ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం నిబద్ధతతో కష్టపడే వారికి



సమావేశంలో మంత్రికి మున్సిపల్ ఎన్నికల వివరాలు చూపిస్తున్న కాంగ్రేస్.. నాయకులు

మిగతా 3లో

## 'సూర్య' కథనానికి స్పందన

### ఆ డాక్టర్ 'పాడుబుద్ధి'పై విచారణ

- పీహెచ్‌సిని సందర్శించిన అధికారులు



ఆసుపత్రిలో విచారణ జరుపుతున్న డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి

**షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 21):** షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఫరూఖ్‌నగర్ మండలం బూర్గుల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్, మహిళా సిబ్బంది మధ్య నెలకొన్న వివాదంపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించారు. బుధవారం సూర్య దినపత్రికలో 'అతడిది ఎప్పుడూ పాడుబుద్దే..!' శీర్షికన కథనం ప్రధానంగా ప్రచురితమైన విషయం పాఠకులకు విదితమే. ఈ విషయమై షాద్‌నగర్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో అధికారిని డాక్టర్ విజయలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్ బూర్గుల గ్రామంలో ఉన్న పీహెచ్‌సిని బుధవారం సందర్శించారు. ఆసుపత్రిలో జరిగిన తాజా

మిగతా 3లో



## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో.. విపత్తుల నివారణపై భారీ మాక్ డ్రిల్

3లో

## విద్యకు చేయూత

- ఎస్సీ విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ నమోదు ప్రారంభం
- ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ జి.వినోద్‌కుమార్

11లో

## ఎల్లంపేటలో అక్రమ నిర్మాణాల అడ్డాగా మారిన మున్సిపాలిటీ

- లిఖితపూర్వక ఫిర్యాదులకూ చలనం లేదు
- టౌన్ ప్లానింగ్‌పై ప్రజల ఆగ్రహం

12లో

# మొదటి రోజు... జే ఈఈ మెయిన్స్ ఫేజ్-1 ఆన్‌లైన్ పరీక్షలు ప్రశాంతం

- గంట ముందు పరీక్షా కేంద్రాలకు చేరుకున్న అభ్యర్థులు
- విద్యార్థులు, తల్లిదండ్రులతో రద్దీగా మారిన కేంద్రాలు

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 21) :** జాతీయ పరీక్షల సంస్థ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) ఆధ్వర్యంలో బుధవారం జిల్లాలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. ఈనెల 22, 23, 24 తేదీల్లో బీటెక్ సీట్ల ప్రవేశానికి పరీక్షలు జరగనున్నాయి. ఈనెల 28, 29 తేదీల్లో బీర్క్, బీ ప్లానింగ్ కోర్సుల్లో ప్రవేశానికి పేపర్-2 పరీక్ష నిర్వహించనున్నారు. ప్రతి రోజు రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరగనున్నాయి. మొదటి రోజు

మిగతా 3లో





# కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

- కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు
- సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి
- జిల్లా కలెక్టర్ మను చౌదరి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 21):** జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణకు సంబంధించి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా



కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసీ

మిగతా 3లో

# మొయినాబాద్ మున్సిపాలిటీ కమిషనర్‌గా జాకీర్ అహ్మద్..

## మున్సిపల్ కమిషనర్ బదిలీపై స్థానికులో హర్షం..



మొయినాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 21).. తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న వేళ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కమిషనర్లను బదిలీలు చేశారు బుధవారం మొయినాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ గా జాకీర్ అహ్మద్ బాధ్యతలు స్వీకరించారు వికారాబాద్ మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన జాకీర్ అహ్మద్ బదిలీపై మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి చేరుకొని బాధ్యతలు స్వీకరించారు మున్సిపల్ అధికారులు సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు

ఖాజా మొయినుద్దీన్ భైంసాకు బదిలీ.. మొయినాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ గా విధులు నిర్వహించిన ఖాజా మొయినుద్దీన్ నిర్మల్ జిల్లా లోని భైంసా మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు గత ఏడాది నూతనంగా ఏర్పడిన మొయినాబాద్ మున్సిపాలిటీకి మొదటి కమిషనర్ గా బాధ్యతలు బాధ్యతలు చేపట్టిన ఖాజామైనుద్దీన్ అనేక వివాదాలు అనేక విమర్శలు ఎదుర్కొన్నారు ఆగస్టు 15న చిలుకూరు మున్సిపాలిటీ కార్యాలయం పై జాతీయ జెండా ఎగరవేయకపోవడంతో చిలుకూరు గ్రామస్తులు ఆయనను నిలదీశారు ఆ విషయంలో చిలుకూరు గ్రామస్తులపై ఆయన దురుసుగా మాట్లాడాడని అతని ప్రవర్తనపై కమిషనర్ కార్యాలయం ముందు గ్రామస్తులు ఆందోళన చేశారు కలెక్టర్కు ఫిర్యాదు చేయడంతో ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు ఇటీవల కాలంలో పెద్ద మంగళారం రెవెన్యూ లో గిరిజనుల ఇండ్లను కూల్చివేయడంలో ఆయన అత్యుత్సాహం చూపించారనే విమర్శలు ఎదుర్కొన్నారు మొదటి నుంచి వివాదాస్పదంగా విమర్శలు ఎదుర్కొంటున్న కాజా మొయిలుద్దీన్ బదిలీ కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యతో ప్రజాసేవకు బలమైన బాట

▶▶ జర్నలిజంలో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసిన లక్ష్మీనర్సింహ్మారెడ్డి యువతకు ఆదర్శం

▶▶ ఎల్.ఎన్.రెడ్డిని సత్కరించి అభినందించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 21): ప్రజాసేవలో చురుకైన పాత్ర పోషిస్తూనే ఉన్నత విద్యపై ప్రత్యేక దృష్టి సారించిన మాస్టర్ డిగ్రీ పూర్తిచేసిన గూడూరు లక్ష్మి నర్సింహ్మారెడ్డి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ అన్నారు. విద్యతో ప్రజాసేవకు బలమైన బాట ఏర్పడుతుందని, లక్ష్మినర్సింహ్మారెడ్డి లాంటి విద్యావంతులు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉత్తమ సేవలందించి ప్రజాభిమానం చూరగొంటారని ఆయన కొనియాడారు. కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి జర్నలిజం విభాగంలో మాస్టర్స్ పట్టా సాధించిన సందర్భంగా బుధవారం ఆయనను మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, పలువురు నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆయన నివాసంలో లక్ష్మీనర్సింహ్మా రెడ్డిని ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సత్కరించారు.లక్ష్మినర్సింహ్మారెడ్డి గతకొన్ని సంవత్సరాలుగా ప్రజాసేవతో పాటు విద్యను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్న తీరు ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు. సమాజంలో మార్పు తీసుకురావాలంటే అవగాహనతో కూడిన విద్య అవసరమని, జర్నలిజం, న్యాయశాస్త్రం, కంప్యూటర్ సైన్సెస్ వంటి రంగంలో లక్ష్మి నర్సింహ్మా రెడ్డి ఉన్నత చదువులు పూర్తి చేయడం అభినందనీయమని తెలిపారు. జైపాల్ యాదవ్ మాట్లాడుతూ, సమాజ సేవలో విద్యాభ్యాసం ప్రజల సమస్యలను మరింత సమర్థవంతంగా వెలుగులోకి



తీసుకురావడానికి ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. యువత చదువుతో పాటు సామాజిక బాధ్యతను గుర్తించి ముందుకు రావాలని ఆయన కోరారు. ప్రజాసేవ, విద్య రెండింటినీ సమంగా ముందుకు తీసుకెళ్తూ లక్ష్మి నర్సింహ్మా రెడ్డి చూపుతున్న మార్గం నేటి యువతకు ఆదర్శమని పలువురు అభిప్రాయపడ్డారు.శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మాధారం సర్పంచ్ లక్ష్మీదేవి నర్సింహ్మాగౌడ్, మాజీ సర్పంచులు కృష్ణయ్య, వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ చంద్రమౌలి, ఏఎంసి మాజీ డైరెక్టర్ సురమల్ల సుభాష్,నాయకులు బాలకృష్ణ, రాములు నాయక్, బరిగెల రాములు, కోట్యా నాయక్, శ్రీకాంత్ యాదవ్, నరేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి రూ. 10వేల ఆర్థిక సహాయం

★మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుసభ్యులతో కలిసి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎంపిటిసి, కాంగ్రెస్ నాయకులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 21): మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన రమణంపల్లి ఇదమ్మ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ మంగళవారం సాయంత్రం మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ ఎంపిటిసి జెల్ల నారయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెల్ల యాదయ్యగౌడ్‌లు బుధవారం గ్రామ మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ ఎస్సీసెల్ మండలాధ్యక్షులు పులికంటి లక్ష్మయ్య, ఉపసర్పంచ్, మాజీ ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి మృతురాలి కుటుంబీకులను పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మృతురాలు ఇదమ్మ కుటుంబీకులకు ఆర్థిక సహాయం అందజేత సమయంలో ఉద్యోగ సంఘాల నాయకులు పులికంటి చంద్రయ్య, పులికంటి మొగులయ్య, ఉపసర్పంచ్ గోరటి చెన్నమ్మతిరుపతయ్య, మాజీ ఉపసర్పంచ్ నారకట్ల వెంకటయ్యయాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇంద్రారెడ్డి, రమణంపల్లి కృష్ణయ్య, 4వ వార్డుసభ్యురాలు రాజమోని అనిత ఆంజనేయులుయాదవ్, 7వ వార్డుసభ్యురాలు కలగోని స్వాతియాదగిరిగౌడ్, 2వ వార్డుసభ్యులు కట్ట యాదయ్య, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు మహ్మద్ బాబా, కాంగ్రెస్ నాయకులు జెల్ల గిరి, యాచారం వరుణ్, పగిడిపాల శివ, మహేష్ తదితరులు ఉన్నారు.

## స్వయం ఉపాధితో యువత ముందుకు సాగడం అభినందనీయం

జాతీయ బీసీ కమిషన్ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 21) స్వయం ఉపాధి పథకాలతో యువత ముందుకు సాగడం అభినందనీయమని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి అన్నారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన ఫ్రూవేద షాపును ఆచారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పథకాలు చేపడుతూ తమకు నచ్చిన ఉపాధి అవకాశాలను ఎంచుకొని స్వతగా జీవించడమే కాకుండా ప్రత్యక్షంగాను, పరోక్షంగాను మరి కొంతమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం అభినందనీయమని అన్నారు.ఇలాంటి వినూత్న కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తూ ప్రజల్లోకి మరిన్ని మంచి కార్యక్రమాలని తీసుకురావాలని సూచించారు. ఆరోగ్యానికి సంబంధించిన కార్యక్రమాలను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కండె హరిప్రసాద్, రాజు, శ్రీకాంత్ సింగ్, అచ్చయ్య, మేడిశెట్టి శ్రీధర్, నరేందర్, సీతారాం, అడ్వకేట్ రాంచందర్, జంతుక శంకర్, ఉదయ్, సురేష్ నాయక్, మురళి, లండం మల్లేష్, అంజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిభట్ల సర్కిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 21 ) :ఆదిభట్ల సర్కిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం రాగన్నగూడ వార్డు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ సలహాదారుగా విష్ణువర్ధన్ రెడ్డి, వేముల వెంకటయ్య , పట్నం శ్రీశైలం, దుర్గయ్య, అధ్యక్షులుగా సుంకరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా వై.ఓంకార స్వామి, ఉపాధ్యక్షులుగా ఓ.వెంకటేష్, ఎం.శ్రవణ్ నాయక్, ఓ.గణేష్, ట్రెజరర్ గా శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా వి.గిరి నాయక్, ఎం.అభిలాష్ యాదవ్, ఆర్.విక్రమ్ నాయక్, వి.సాయిబాబా, ఆర్గనైజర్ సెక్రెటరీగా ఎం.చంద్రారెడ్డి, రాజేందర్ నాయక్, ఓ. గణేష్, జి.గిరి, ఎగ్జిక్యూటివ్ నెంబర్ వి.బాబు, వేముల శ్రీను, రాజ వర్ధన్ రెడ్డి, వాసు తదితరులు ఎన్నికయ్యారు.

## వసంత పంచమి పేరుతో కార్పొరేట్ స్కూల్స్‌లో అక్రమ అడ్మిషన్లు : ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి. శివకుమార్ గౌడ్



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 21 ) : వసంత పంచమి పేరుతో ముందస్తు అడ్మిషన్లు ప్రారంభించిన కార్పొరేట్ స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలని అఖిలభారత యువజన సమైక్య ( ) రంగారెడ్డి జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ( .) పూర్ణచంద్ర రావుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పి. శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ అకాడమిక్ సంవత్సరం ప్రారంభం కాకముందే వసంత పంచమి పేరుతో ముందస్తు అడ్మిషన్లు ప్రారంభించిన కార్పొరేటర్ స్కూలను వెంటనే సీజ్ చేయాలని అన్నారు.డబ్బులే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్న కార్పొరేట్ స్కూల్ ఇలా వింత పేర్లతో, భారీ డిస్కౌంటు అంటూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ నియమ నిబంధనలను పూర్తిగా విస్మరిస్తూ,పాఠశాల జి ఓ లను తుంగలో తొక్కుతూ తమ ఇష్టాను రాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.సోషల్ మీడియా వేదికగా భారీ ఫ్లెక్సీలతో నిత్యం ప్రచారం చేస్తూన్న విద్యాశాఖ అధికారులు మాత్రం తమకేమి పట్టనట్టు వ్యవహరిస్తున్నరన్నారు.వసంత పంచమి పేరుతో జరిగే అక్రమ అడ్మిషన్లను అడ్డుకోకపోతే అఖిల భారత యువజన సమైక్య పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తుందని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సమితి సభ్యులు హరిక్రిష్ణ నాయక్, గండికోట శివ, వివేక్ పాల్గొన్నారు.

## గెలిచినా ఓడినా మాట తప్పని నాయకుడు

దామర్లపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం సాధించిన గుడుపల్లి మానస పెంటా రెడ్డి



షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 21) ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఓట్ల వరకే పరిమితమవుతాయన్న నమ్మకానికి దామర్లపల్లి గ్రామంలో గట్టి దెబ్బ పడింది. గ్రామపంచాయతీ సర్పంచ్‌గా పోటీ చేసిన సమయంలో గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తానని మాట ఇచ్చిన గుడుపల్లి మానస పెంటారెడ్డి,గెలుపుఓటమి తేడా లేకుండా ఆ మాటను నిలబెట్టుకొని ప్రజాసేవకు నిజమైన అర్థం చెప్పారు.ఏళ్లుగా రవాణా సౌకర్యం లేక విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గుర్తించిన మానస పెంటా రెడ్డి, ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా అధికారులను కలిసి, ప్రజల తరపున పట్టుదలతో పోరాడారు. ఆ నిరంతర కృషి ఫలితంగా దామర్లపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం అందుబాటులోకి వచ్చింది.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వార్డు సభ్యులు నవనీత సురేందర్, బాలకృష్ణ రెడ్డితో పాటు గ్రామస్థులు నందు చారి, మహేందర్, హరికృష్ణ రెడ్డి, జంగయ్య, మల్లేష్, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే నిజమైన నాయకత్వమని,గెలుపు కోసం కాదు ప్రజల కోసం పనిచేయడమే అసలైన రాజకీయమని గుడుపల్లి మానస పెంటారెడ్డి చేసిన సేవ దామర్లపల్లి గ్రామానికి బలమైన సందేశం ఇచ్చిందని గ్రామస్తులు ప్రశంసించారు.

# 'సూర్య' కథనానికి స్పందన

మొదటిపేజీ తరువాయి...

పరిణామాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

**విచారణ అనంతరం ఉన్నతాధికారులకు నివేదిక - డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌ఓ**

వైద్య ఆరోగ్య శాఖ అధికారులు బూర్గుల పీహెచ్‌సిని సందర్శించిన సమయంలో మీడియా అక్కడకు చేరుకుంది. ఈ విషయమై డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ అధికారిణి డాక్టర్ విజయలక్ష్మిని సంప్రదించగా ఆమె మాట్లాడుతూ ఆరోపణ లు, విమర్శల నేపథ్యంలో ఆసుపత్రిని సందర్శించడం జరిగిందన్నారు. ఈ విషయంలో ఆసుపత్రిలో ఏం జరుగుతుంది ? డాక్టర్ వ్యవహారం పట్ల సిబ్బంది ఆరోపణలు ఏమిటీ అనే విషయాలు విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని తెలిపారు. శాఖాపరమైన విషయాలు ఉన్నతాధికారులు చూసుకుంటారని దాటవేశారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఆసుపత్రికి విచారణ కోసం వచ్చిన విషయం తెలుసుకున్న మరో మహిళా సిబ్బంది ధైర్యంతో వైద్యుడి తీరుపట్ల డిఎంహెచ్‌ఓకు ఫిర్యాదు చేస్తానని మీడియాకు తెలపడం కొసమెరుపు.

# మొదటి రోజు... జే ఈఈ మెయిన్స్ ఫేజ్-1 ఆన్‌లైన్ పరీక్షలు ప్రశాంతం

మొదటిపేజీ తరువాయి...

ఫస్ట్ షిఫ్ట్ పరీక్ష ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆన్‌లైన్ విధానంలో జరిగింది. ఉదయం జరిగిన మొదటి సెషన్ పరీక్ష క్వశ్చన్ పేపర్ సులభం నుంచి మధ్యస్థంగా ఉన్నట్లు కొంత మంది విద్యార్థులు తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే కొన్ని ప్రశ్నలు కాస్త టఫ్‌గా వచ్చాయని మరి కొంతమంది విద్యార్థులు చెప్పారు. మ్యాథమెటిక్స్ ప్రశ్నలు మధ్యస్థ నుంచి కఠినంగా, ఫిజిక్స్ ప్రశ్నలుకూడ మధ్యస్థం నుంచి కఠినంగా ఉన్నట్లు తెలిపారు. ఇందులో ప్రశ్నలు ఎక్కువగా ఫార్ములా ఆధారితంగా ఉన్నట్లు తెలిపారు. కెమిస్ట్రీలో ఈజీ నుంచి మధ్యస్థంగా వచ్చినట్లు విద్యార్థులు తెలిపారు. ఇన్ ఆర్గానిక్, ఫిజికల్ కెమిస్ట్రీ నుంచి ప్రశ్నలు అడిగారని, మ్యాథమెటిక్స్ నుంచి అడిగిన కొన్ని ప్రశ్నలు కాస్త సమయం ఎక్కువగా తీసుకునేలా ఉన్నాయని, పరీక్ష సమయం అయిపోయింది కూడా తెలియలేదని తెలిపారు. సెకండ్ షిఫ్ట్‌లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పరీక్ష నిర్వహించారు. పరీక్ష కేంద్రాల గేట్లు అరంట ముందే మూసి వేశారు. ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను అనుమంతించలేదు. పరీక్ష కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు, ఇయర్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను నిషేదించారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు, గుర్తింపు పత్రం తీసుకెళ్లారు. గేట్ వద్ద ఆధార్ కార్డు, ఫోటో గుర్తింపు చెక్ చేసి పరీక్ష హాల్లోకి పంపారు. కొంత మంది అభ్యర్థులు ఆధార్ కార్డు జీరాక్స్ బ్లాక్ అండ్ వైట్ తీసుకెళ్లడంతో అనుమతించలేదు. కలర్ జీరాక్స్ కోసం పరుగులు తీశారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు వెనక రావడంతో కేంద్రాల వద్ద రద్దీ కొనసాగింది. కార్లు, బైక్‌లు, టాక్సీల్లో కేంద్రాలకు చేరుకోవడంతో రోడ్లన్నీ రద్దీగా మారాయి. రోడ్లపై వాహనాలు లేకుండా ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకున్నారు. రోడ్లపై వాహనాలు తొలగించక పోవడంతో కొన్ని వాహనాలకు చలాన్లు వేశారు.

# మేడ్చల్ మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

మొదటిపేజీ తరువాయి...

ఖచ్చితంగా గుర్తింపు ఉంటుందని తెలిపారు. సర్వే ఆధారంగా ప్రజల్లో ఆదరణ ఉన్నవారికే, గెలుపు అవకాశాలు ఉన్నవారికే పూర్తిస్థాయి పారదర్శకతతో పార్టీ టికెట్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు.

**పెద్ద ఎత్తున పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు:**

సమావేశంలో మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, మాజీ డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ మహిపాల్ రెడ్డి, బోడుప్పల్ జవహర్‌నగర్ మాజీ మేయర్లు అజయ్ యాదవ్, శాంతి కోటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహ యాదవ్, కాంగ్రెస్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్, రాపోలు రాములు, మున్సిపాలిటీల పార్టీ అధ్యక్షులు విఘ్నేశ్వర రెడ్డి, దోసకాయల వెంకటేష్, తుంకి రమేష్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు సమావేశాన్ని విజయవంతం చేశాయి.

**ప్రచారానికి శ్రీకారం తొలి మీటింగ్‌తోనే జోష్:**

మల్కాజిగిరి పార్లమెంట్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే తాను ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల్లో ఆరు మున్సిపాలిటీలు, చేవెళ్ల, యాదగిరిగుట్ట, ఆలేరు ప్రాంతాల్లో విస్తృత పర్యటనలు చేపట్టి కార్యకర్తలకు దిశానిర్దేశం చేసినట్లు చెప్పారు. తొలి సమావేశంతోనే మేడ్చల్



కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొందని నాయకులు అభిప్రాయపడ్డారు.

**ప్రజల సమస్యల పరిష్కారానికి హామీ:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనను మల్కాజిగిరి మున్సిపాలిటీల ఇంచార్జిగా నియమించారని మంత్రి గుర్తు చేశారు. ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తన కార్యాలయంలో ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసి, నిరంతరం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. అధికారంలో ఉన్న పార్టీని ఆదరిస్తే పేద ప్రజలకు నేరుగా మేలు జరుగుతుందని పేర్కొన్నారు.

**డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ ప్రసంగం:**

డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన సంస్థాగత నిర్మాణం ఉందని తెలిపారు. ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో ప్రజల మధ్య ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో ఐక్యంగా



పనిచేస్తే కాంగ్రెస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి నాయకత్వంలో మేడ్చల్ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ జెండా తప్పకుండా ఎగురుతుందని అన్నారు.

**బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు:**

బీఆర్ఎస్ నేతలపై విమర్శలు గుప్పించిన మంత్రి, కేటీఆర్ వ్యాఖ్యలు ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయాయని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో అధిక శాతం కాంగ్రెస్‌కు అనుకూల ఫలితాలు వచ్చాయని గుర్తుచేస్తూ, పార్టీ గుర్తుతో జరిగే మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి హాజరుకాక ప్రజల సమస్యలను పక్కన పెట్టారని విమర్శించారు.

**కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలు:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు వంటి మానవీయ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతున్నాయని స్పష్టం చేశారు. మొత్తం సమావేశం రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం లక్ష్యంగా సాగి, కార్యకర్తల్లో గెలుపు విశ్వాసాన్ని మరింత బలపరిచింది.

# కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి...

మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగువార్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, కూషాయిగూడ ఏసీపీ వెంకట్ రెడ్డి, కీసర ఆర్డీఓ రాజేష్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ తటాకం వెంకటేశ్ శర్మ, ఆలయ ఈవో సుధాకర్ రెడ్డితో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 15న మహాశివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు సౌకర్యవంతంగా దర్శనం కల్పించేందుకు క్యూలైన్లను పెంచాలని సూచించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్నందున ఆర్టీసీ ప్రత్యేక బస్సులను



పెంచాలని, భద్రతా లోపం తలెత్తకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అత్యవసర వైద్య సేవల కోసం వైద్య సిబ్బంది, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అలాగే బ్యారీకేడ్లు, దర్శన క్యూ లైన్లు, పార్కింగ్ సౌకర్యాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. జాతర ప్రాంతంలో అన్ని చోట్ల త్రాగునీరు అందుబాటులో ఉంచాలని వాటర్ వర్క్స అధికారులకు సూచించారు. పరిశుభ్రమైన



వాతావరణం ఉండేలా ఎప్పటికప్పుడు శానిటేషన్ చేపట్టాలని, అగ్నిప్రమాదాల నివారణకు అగ్నిమాపక సిబ్బంది, ఫైర్ ఇంజన్ సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా కీసరగుట్టలో జరిగే శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో నిర్వహించి విజయవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో.. విపత్తుల నివారణపై భారీ మాక్ డ్రిల్



**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 21) :** తరచుగా సంబవించే వరదలు, అగ్నిప్రమాదాలు, పరిశ్రమల ప్రమాదాలు వంటి ఊహించని విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా ప్రజల్లో ధైర్యాన్ని నింపడానికి, విపత్తుల నిర్వహణపై పూర్తి అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఎలాంటి ఆపద వచ్చినా తక్షణమే స్పందించి ప్రాణనష్టాన్ని, ఆస్తి నష్టాన్ని ఎలా నివారించాలనే



ముఖ్య ఉద్దేశంతో జిల్లా అధికారుల పర్యవేక్షణలో జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా బుధవారం శంషాబాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీ బాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ మాక్ డ్రిల్‌లో ప్రమాద సమయాల్లో బాధితులను శిథిలాల నుంచి లేదా వరదల నుంచి ఎలా రక్షించాలి. వారికి అక్కడిక్కడే అత్యవసర వైద్య సేవలు ఎలా అందించాలనే అంశాలను కళ్లకు కట్టినట్లు చేసి చూపించారు. ఈ ప్రదర్శన ద్వారా అత్యవసర పరిస్థితితుల్లో



ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా ఎలా ధైర్యంగా వ్యవహభరించాలో అధికారులు వివరించారు. ఈ మాక్ డ్రిల్‌ను విజయవంతం చేయడానికి వాస్తవిక పరిస్థితులను ప్రతిభింబించేలా చేయడానికి భారీ స్థాయిఓ సిబ్బందిని మోహరించారు. విపత్తు సమయంలో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం, గాయపడిన వారికి ఫస్ట్ ఎయిడ్(ప్రథమ చికిత్స) చేయడం వంటి విన్యాసాలను ప్రదర్శించారు. వినూత్న కార్యక్రమాన్ని ప్రత్యేక్షంగా తిలకించి, విపత్తుల నిర్వహణపై అవగాహన



పెంచుకోవాల్సిందిగా జిల్లాధికారులు ప్రజలను కోరుతున్నారు. సామాన్య ప్రజలు, ఎయిర్‌పోర్టుకు విచ్చేసిన ప్రయాణికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా యంత్రాంగం కృషి చేసింది. ఈ కార్యక్రమంలో ఎన్‌డీఆర్ఎఫ్ స్బింది, టీజీఎస్‌డీఆర్ఎఫ్, డీడీఆర్ఎఫ్ టీం సభ్యులు, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా అధికారులు, అగ్నిమాపకశాఖ అధికారులు, పోలీసు అధికారులు, విమానాశ్రయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 21) : చేవెళ్ల మున్సిపల్ పరిధిని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మున్సిపల్ పరిధిలోని ఊరెళ్ల వార్డులో రూ.35లక్షలతో సీసీ రోడ్డు, మొండివాగు రూ.33లక్షలతో సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజీ, దేవునిఎర్రవల్లి వార్డులో రూ.55లక్షలతో సీసీ, అండర్ డ్రైనేజ్, రామన్నగూడలో రూ.65లక్షలతో సీసీ రోడ్డు, దామరిగిద్దలో రూ.48లక్షలతో సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజ్, జాజుగుట్టలో 16లక్షలతో సీసీ రోడ్డు, ఇబ్రహీంపల్లి గేట్ నుండి గ్రామం వరకు రూ.30లక్షలతో బీటీ రోడ్డు, పట్టణ కేంద్రంలోని అరుణగార్డెన్ వద్ద రూ.50లక్షలతో సీసీ రోడ్డు, హౌసింగ్ బోర్డులో రూ.50లక్షలతో సీసీ రోడ్డు, రజకనగర్ కాలనీలో రూ.25లక్షలతో సీసీ రోడ్డు, హనుమాన్ ఆలయం వద్ద రూ.25లక్షలతో సీసీ రోడ్డు, ఇంద్రారెడ్డినగర్‌లో రూ.60లక్షలతో అండర్ డ్రైనేజ్, ఎర్రోనికోటాలలో రూ.78లక్షలతో సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజ్, కందవాడలో రూ.50లక్షలతో సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజ్, నారాయణదాస్‌గూడలో రూ.55లక్షలతో సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజ్, పల్గుట్టలో రూ.1కోటితో బ్రిడ్జి, కేసారంలో రూ.47లక్షలతో అండర్ డ్రైనేజ్, మల్కాపూర్‌లో రూ.8లక్షలతో సీసీ రోడ్డు పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రజాసంక్షేమం, పట్టణాలు, గ్రామాల



సమాగ్ర అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్ద ఎత్తున్న నిధులు మంజూరయ్యాయని తెలిపారు. మున్సిపాలిటీని జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల,ముడిమ్యాల సొసైటీ మాజీ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, బ్యాగరి రాములు, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచులు మధుసూదన్‌గుప్తా, వెంకటేశంగుప్తా, రమేష్‌గౌడ్, జనార్దన్‌రెడ్డి, పడాల ప్రభాకర్, మాజీ ఎంపీటీసీల పోరం మండల అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, సొసైటి మాజీ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, నాయకులు బల్వంత్‌రెడ్డి, రాముగౌడ్, కుంచం కుమార్, మద్దెల చింటు, సాయికిరణ్, రవీందర్, యాదిరెడ్డి, ఎర్ర మల్లేష్, పొట్ట దయాకర్ తదితరులు ఉన్నారు.

# ఈ నెల 30 నుంచి వేణుగోపాలస్వామి జాతర

- జాతర ఉత్సవాల వాల్‌పోస్టర్ విడుదల
- జాతర ఉత్సవాలను జయప్రదం చేయండి



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 21) : మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో ఈ నెల 30వ తేది నుంచి వచ్చే నెల 3వ తేది వరకు శ్రీ వేణుగోపాల స్వామి ఉత్సవాలు నిర్వహించనున్నారు. బుధవారం గ్రామస్థులు, ఆలయ కమిటీతో కలిసి సర్పంచ్ మానిపాటి శోభ కుమార్, ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్ జాతరకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ ఉత్సవాలకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామ ప్రజలు అధిక సంఖ్యల్లో పాల్గొని, జాతర ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోవార్డు సభ్యులు శేఖర్, శ్రావణ్, జగన్నాథం, మంకు మమత, మాధవి మోహన్ రెడ్డి, పున్నం రాము, భానుప్రసాద్, బాలమణి కృష్ణ గౌడ్, పద్మ ఐలయ్య, ఇమ్రాన్, మణెమ్మ సాతిరి సత్యం, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, మాజీ ఎంపీటీసీ చీరాల రమేష్, పిఏసిఎస్ మాజీ చైర్మెన్ సికిందర్ రెడ్డి, కావలి బుగ్గరాములు పాల్గొన్నారు.

# వేగవంతంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులు

## రాష్ట్ర విద్యా కమీషన్ చైర్మెన్ ఆకునూరి మురళి



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 21) : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల తెలంగాణ ఇంటిగ్రేటెడ్ పాఠశాలగా ఎంపిక కావడంతో అక్కడ జరుగుతున్న నిర్మాణ పనులను రాష్ట్ర విద్యా కమీషన్ చైర్మెన్ ఆకునూరి మురళి బుధవారం పరిశీలించారు. జూనియర్ కళాశాల భవనం మీద మరో అంతస్తు నిర్మాణం, విద్యార్థులు ఆడుకోవడానికి క్రికెట్, బాస్కెట్ బాల్ , వాలీబాల్, తదితర ఆటలు ఆడుకోవడానికి విద్యార్థులకు అనుగుణంగా నిర్మించాలన్నారు. పాఠశాల, జూనియర్ కళాశాలలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనుల గురించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంఈవో రాందాస్, ప్రిన్సిపాల్ తిరుపతయ్య, ప్రధానోపాధ్యాయులు నారాయణ రెడ్డి, ఝాన్సీ , రుబియానా, వెనకబడిన తరగతుల సంక్షేమ అధికారి రమేష్, బిసి హాస్టల్ వార్డెన్ శశిరేఖ, ఉపాధ్యాయులు నారాయణ రెడ్డి, సలీం ఖాన్, తుల్జారాం, ఆనంద్, నరసింహ, విద్యా కమిటీ సభ్యులు అశ్వాల బాల్‌రాజ్, సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి, లింగం, గీత , సంకీర్తన, విజయ, ముత్యాలు, సువర్ణ తదితరులు ఉన్నారు.

# అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సభను విజయవంతం చేయాలి

- ఐద్వా తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు మస్కు అరుణ
- ఐద్వా 14 వ జాతీయ మహసభలు గోడపత్రిక ఆవిష్కరణ



కందుకూరు, మేజర్‌న్యూస్(జనవరి 21):అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా 14 జాతీయ మహసభలను విజయవంతం చేయాలని ఐద్వా తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు మస్కు అరుణ పిలుపునిచ్చారు.ఈ నెల 25,26,27.28 తేదీలలో హైద్రాబాద్‌లో జరిగే ఐద్వా జాతీయ సభలు గోడపత్రికను బుధవారం కందుకూరు మండల కేంద్రంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా జరుగుతున్న సందర్భంగా 25 న భారి ర్యాలీ నిర్వహించడం జరుగుతున్నారు. ఐద్వా మహిళా సంఘం మహిళల సమాన హక్కుల కోసం పోరాడుతుందని, విద్యా, బాల్య వివాహాలు నిషేధం, వరకట్నం వేదింపులు నిరోధక చట్టం, స్థానిక సంస్థల రిజర్వేషన్లు కోసం పోరాటం చేస్తున్నామన్నారు.మహిళలపై పెరుగుతున్న వేదింపులు, అత్యాచారాలు,హింసపై ఐద్వా నిరంతరం పనిచే స్తుందన్నారు. కులదుర హకార హత్యలు పెరిగిపోయాని,పేదరికం ఆసరగా చేసుకుని అద్దెగర్భాల వ్యాపారం హెచ్చరిల్లుతుందని అన్నారు. అందుకోసం అందరం నడము బిగించి పిడికిలెత్తి కదలాలని కోరారు. చారిత్రకమైన హైద్రాబాద్‌లో జరుగుతున్న 14వ జాతీయ మహాసభలను విజయవంతం చేయడానికి చైతన్యంతో కదలిరావాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అంకగళ్ల కుమార్, సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు బుడ్డీరపు శ్రీనివాస్,మమత, యాదమ్మ,లక్ష్మమ్మ, జంగమ్మ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## తోకల శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నీరుడు శేఖర్ ముదిరాజ్



గండిపేట్, మేజర్ న్యూస్ (జనవరి 21)రాజేంద్రనగర్ నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్, మైలార్ దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా. కిస్మత్‌పుర మాజీ ఉపసర్పంచ్, బిజెపి కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్ వారి నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ప్రశాంత్ నాయక్, భూపాల్ గౌడ్ కిస్మత్‌పుర డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగరాజు రెడ్డి, వెంకటేష్, చంద్రశేఖర్, పవన్ సాయి, ప్రేమ్ కుమార్, కిరణ్, సందీప్, సాయి రెడ్డి, సాయి యాదవ్, గంగని అరుణ్, ఈగ లక్ష్మణ్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# సగర సంఘం సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 21):సగర సంఘం నుండి బిఆర్ఎస్ కు పూర్తి మద్దతు ఇవ్వాలని మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు నిమ్మల నరేందర్ గౌడ్, మామిడిపల్లి మాజీ కార్పొరేటర్ సుక్క శివకుమార్ సంఘం సభ్యులను కోరారు. ఈ మేరకు మంగళవారం మామిడిపల్లి గ్రామంలో నరేందర్ గౌడ్, శివకుమార్ ఆధ్వర్యంలో సగర సంఘం సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో జల్ పల్లి డివిజన్ 65లో బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థికి సగర సంఘం నుండి పూర్తి మద్దతు ఉంటుందని సంఘం సభ్యులు తెలిపారు.

# అంబేద్కర్ భవనానికి గేట్ డోర్లు ఏర్పాటు చేయించిన మాజీ డిప్యూటీ మేయర్



గండిపేట్, మేజర్ న్యూస్ (జనవరి 21) బండ్లగూడ జాగిర్ సర్కిల్ డివిజన్ 123 పరిధిలోని హైదర్ షాకోట్ అంబేద్కర్ భవనానికి చానల్ గేట్ రెండు డోర్లను తన సొంత నిధులతో ఏర్పాటు చేయించిన మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి. ఈ సందర్భంగా అంబేద్కర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. అంబేద్కర్ భవనానికి డోర్లు గేట్ లేవని మాజీ డిప్యూటీ మేయర్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి తన సొంత నిధులతో ఒక ఛానల్ గేట్ డోర్లు ఏర్పాటు చేయించారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అసోసియేషన్ చరణ్, మాజీ ఎంపీటీసీ సంతోష్ ముదిరాజ్, మాజీ వాడు సభ్యులు రవికాంత్ రెడ్డి, నరసింహారావు, లక్ష్మణ్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

## –మీర్జాగూడ సర్పంచ్ సుష్మామల్లేష్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 21) :గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మీర్జాగూడ సర్పంచ్ సుష్మామల్లేష్ అన్నారు. ఎన్నికల సమయంలో గ్రామస్తులకు ఇచ్చిన హామీ మేరకు గ్రామాభివృద్ధిలో భాగంగా స్వంత డబ్బులతో గ్రామానికి ట్రాక్టర్ అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... ఎన్నికల సమయంలో గ్రామస్తులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తానని చెప్పారు. గ్రామాన్ని మండలంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. గ్రామస్తులు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మీర్జాగూడను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. గ్రామస్తులకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీపతి, వార్డు సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com



## మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ



**కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 21):** కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్ తండాలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నయీమ్ ఆధ్వర్యంలో బుధవారం మహిళా సంఘం సభ్యులకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ప్రభుత్వం అన్నీ వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం పథకాలు అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీలు ఆనందమ్మ, శారదమ్మ, కాంగ్రెస్ గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీనునాయక్, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మతస్థలాల ఏర్పాటులో కాలయాపన తగదు

### ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బీ.గుల్షన్



**కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 21):** కొడంగల్ పట్టణంలో రోడ్డు విస్తరణ పనుల్లో తొలగించిన మహిబూబ్‌సుభానీ దర్గా, పీర్ల మసీదు, స్మశాన వాటికల ప్రహరీ నిర్మాణంలో అధికారుల కాలయాపన తగదని ఎంఐఎం పార్టీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బీ.గుల్షన్ అన్నారు. బుధవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తొలగించిన దర్గా, పీర్ల మసీదు, స్మశాన వాటికల ప్రహరీ గురించి సీఎం రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో ముస్లిం, మైనారిటీలతో కలిసిన సందర్భంలో యథా స్థానంలో ఏర్పాటుకు అధికారులను ఆదేశించినా.. పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ విషయంపై అధికారుల దృష్టికి తీసుకెళ్లగా తమకు సంబంధం లేదని సమాధానం ఇవ్వడం శోచనీయం అన్నారు. దర్గా, పీర్ల మసీదు యథా స్థానంలో ఏర్పాటుతో పాటు స్మశాన వాటికలకు ప్రహరీ నిర్మాణం చేపట్టని పక్షంలో ఆందోళన కార్యక్రమాలకు వెనుకాడేది లేదన్నారు. సమావేశంలో ఎండీ.సర్తాజ్ హుసేన్, షేక్ రుమాన్, ఎండీ.ముర్తజా హుసేన్, ఎండీ.అజహర్, ఎండీ.షంశీర్, ఎండీ.అమీర్ హుసేన్, సయ్యద్ ముస్తఫా, ఎండీ.రెహన్ హుసేన్, రమేశ్‌నాయక్, సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రి పాల్గొన్నారు.

## అక్రమ ఇసుకను పట్టుకోని తహసీల్దార్‌కు అప్పగించిన ఎస్ఐ శంకర్



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జనవరి 21):** పెద్దేముల్ మండల రుక్మాపూర్ సమీపంలో ఇసుక దళారులు అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను బుధవారం పెద్దేముల్ పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. పెద్దేముల్ ఎస్ఐ శంకర్ తెలపిన వివరాలు ఇలా ఉన్నాయి.పెద్దేముల్ మండల రుక్మాపూర్ సమీపంలో అక్రమ ఇసుక దళారులు అక్రమ ఇసుకను నిల్వ చేశారు. కానిస్టేబుల్ రవిందర్ రెడ్డి, జగన్నాథంలు పెట్రోలింగ్ విధులల్లో భాగంగా రుక్మాపూర్ సమీపంలో నిల్వ ఉంచిన ఇసుకను గుర్తించారు. సుమారు నాలుగు ట్రాక్టర్‌ల నిల్వ ఉన్న ఇసుకను గుర్తించి పెద్దేముల్ తహసీల్ధార్‌కు అప్పగించినట్లు ఎస్ఐ శంకర్ తెలియచేశారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 21):** గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కలెక్టరెట్ కార్యాలయ ఆవరణలో వేడుకలు నిర్వహించనున్నందున అందుకనుగుణంగా వేదిక, వి ఐపిలు, అధికారులకు, ఇతరులకు అనుకూలంగా



సీటింగ్, బారికేడ్స్, లైట్స్, ఏర్పాట్లను పక్కాగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావం పెంపొందేలా విద్యార్థులచే వినూత్న సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను



సమర్ధవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ....కార్యక్రమానికి పూర్తి స్థాయిల్లో పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేస్తామన్నారు.ఈ సమావేశంలో ఇంచార్జి రెవిన్యూ అదనపు కలెక్టర్ రాజేశ్వరి, డి ఆర్ ఓ మంగీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర,కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ అధికారి ఫర్ హీన బేగం,వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రాయితీపై అందజేస్తున్న వ్యవసాయ పరికరాలను రైతులు పొందాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్
- రైతులకు సబ్సిడీ ద్వారా వచ్చిన వ్యవసాయ యంత్రాలను అందజేసిన కలెక్టర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 21):** ప్రభుత్వం రాయితీపై అందజేస్తున్న వ్యవసాయ పరికరాలను రైతులు పొందాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.బుధవారం కలెక్టరేట్ ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రాయితీపై వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. వ్యవసాయ పరికరాల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న 43 మంది రైతులకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదుగా రొటావేటర్, కల్టివేటర్, తైవాన్ ప్రేయర్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రికరణ పథకం ద్వారా రాయితీపై వ్యవసాయ పరికరాలను అందించడం జరుగుతుందని, రైతులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు వ్యవసాయానికి వాడుకునే పరికరాల







కొనుగోలుకు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై వ్యవసాయ పరికరాలతో పాటు పిచికారి యంత్రాలను కూడా అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అర్హులైన రైతులు వ్యవసాయ పరికరాల నిమిత్తం దరఖాస్తు చేసుకోవాలని అదేవిధంగా చిన్న సన్నకారు రైతులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం, జిల్లా ఉద్యానవన అధికారి సత్తార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, అంజయ్య, విజయ భాస్కర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ..!

### తీవ్ర ఇబ్బందులు పడుతున్న మేడ్చల్ పట్టణవాసులు



**మేడ్చల్,మేజర్ న్యూస్ (జనవరి 21):** మేడ్చల్ పట్టణంలో జాతీయ రహదారి విస్తరణ పనుల నేపథ్యంలో మురికి కాలువలను పూడ్చివేయడంతో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. ఈ కారణంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో మురుగునీరు రోడ్డుపైకి వచ్చి ప్రవహిస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది.ప్రత్యేకంగా మేడ్చల్ బస్‌డిపో వద్ద రహదారిపై మురికి నీరు నిరంతరం ప్రవహిస్తుండటంతో ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. అలాగే బస్‌డిపోను ఆనుకొని ఉన్న కిష్టాపూర్ రహదారిలో మురుగు నీరు రోడ్డుపై నిలిచిపోవడంతో రోజూ వందలాది వాహనాలు, వేలాదిమంది ప్రజలు మురికి నీటిలోనే నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.మురుగునీరు ఎక్కడికి వెళ్లాలి దాని దారేటు ఏమిటి అనే ప్రశ్నలు స్థానికులను కలవరపెడుతున్నాయి. గత కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం మున్సిపల్ అధికారులు సమస్యను పరిశీలించేందుకు కూడా ముందుకు రాకపోవడం పట్ల స్థానికుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకొని డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని మేడ్చల్ పట్టణవాసులు కోరుతున్నారు.

## అలంచలమైన భక్తి, సంకల్ప బలానికి ప్రతీక మార్కండేయ మహర్షి

### మార్కండేయ మహర్షి జీవితం యువతకు మార్గదర్శకం : ఏనుగు సుదర్శన్ రెడ్డి



శామిర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 21): మహర్షి మార్కండేయుడు పట్టుదల, అచంచలమైన భక్తి, అపారమైన విశ్వాసాలకు నిలువెత్తు నిదర్శనమని బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. మార్కండేయ మహర్షి జయంతి సందర్భంగా శామిర్‌పేట మండలంలోని కట్టమైసమ్మ ఆలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో శామిర్‌పేట బీజేపీ నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, అపర శివభక్తుడైన మార్కండేయ మహర్షి తన అలంచలమైన భక్తితో యమపాశాన్నికూడా ధిక్కరించి మహా మృత్యుంజయుడిగా చిరంజీవిగా నిలిచారని కొనియాడారు. కలియుగంలో మనుషుల జీవన విధానం ఎలా ఉండాలి, ఎలాంటి అప్రమత్తతతో జీవించాలనే అంశాలకు మార్కండేయ మహర్షి జీవితం ఒక బలమైన సందేశమని పేర్కొన్నారు. బలమైన మనోబలం, అచంచల విశ్వాసం, అపారమైన భక్తి ఉంటే ఎలాంటి కష్టాన్నైనా జయించవచ్చని ఆయన స్పష్టం చేశారు. యువత మార్కండేయ మహర్షి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నైతిక విలువలతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బెల్టుషాపుల రహితంగా కొందుర్గు

## - గ్రామ సభలో తీర్మానం చేసిన గ్రామస్థులు






కొందుర్గు, మేజర్‌న్యూస్(జనవరి 21): కొందుర్గు మండల కేంద్రాన్ని బెల్టుషాపుల రహితంగా చేయాలని మండల కేంద్రవాసులు తీర్మాణం చేశారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ చౌడపురం ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధవారం గ్రామ సభను నిర్వహించారు. మండల కేంద్రంలో దాదాపు 20 వరకు బెల్టు షాపులు ఉన్నాయని, వీటి వల్ల మండల కేంద్రంలో మద్యం ఏరులైపారుతుందని, ఎనీ టైం మందు కేంద్రాలుగా బెల్టు షాపులు మారాయని, ఉదయం 5 గంటల నుంచే మందుబాబులు బెల్టు షాపుల్లో దర్శనం ఇస్తున్నారని, రాత్రి 1 గంట వరకు మందుబాబులకు బెల్టు షాపుల్లో మద్యం అందుబాటులో ఉంటుదని, దీనివల్ల మద్యానికి బానిసలుగా మారిన వారు పనులకు వెళ్లకుండా, తమ ఇంటి గురించి, భార్య పిల్లల గురించి పట్టించుకోకుండా ఉంటున్నారని, దీంతో కుటుంబాల్లో ప్రతి నిత్యం గోడవలు జరుగుతున్నాయని, మండల కేంద్రంలోని బెల్టు షాపులను తొలగించాలని గ్రామస్థులు ఏకగ్రీవంగా కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామ సంక్షేమం కోసం గ్రామస్తులందరూ తీసుకున్న నిర్ణయం మేరకు బెల్టు షాపులను తొలగించాలని, ఇందకోసం తనపై ఎన్ని ఒత్తిడీలు వచ్చినా, బెల్టు షాపులను తప్పకుండా తొలగింపజేస్తామని అన్నారు. అనంతరం గ్రామ పంచాయితీ నుంచి గ్రామస్థులు ర్యాలీగా బయలుదేరి, తహాశీల్దార్ కార్యాలయానికి వెళ్లి తహాశీల్దార్ ఆజం అలీకి బెల్టుషాపులను తొలగించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్రశేఖర్, పంచాయితీ కార్యదర్శి సురేఖ, వార్డు సభ్యులు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 21):శ్రీ భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకొని శ్రీరామ కాలనీ పద్మశాలి పొదుపు సంఘం ఆధ్వర్యంలో భక్త మార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం పద్మశాలి పొదుపు సంఘం ఆవరణలో పాలక మండలి సభ్యులు శ్రీ భక్త మార్కండేయ చిత్రపటానికి పూలమాలవేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ భక్త మార్కండేయ స్వామి స్ఫూర్తితో పద్మశాలి కుల బాంధవులందరూ పట్టుదలతో విజయం సాధించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ, పద్మశాలి సంఘం అధ్యక్షులు మన్న రవికుమార్, నవపేట్ ఆంజనేయులు, కె శ్రీకాంత్, పున్న విష్ణు, పాలది శ్రీనివాస్, మునిని సాంబశివుడు, శాంతి కుమార్, బోడ హరికృష్ణ, కంది బిక్షపతి, కటకం శ్రీహరి, పరమేష్, శ్రీనివాస్, గుర్రం శివ, మేకం రాఘవేందర్, తిరందాస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 21): నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. 11 కేవీ జల్ పల్లి ఫీడర్ లో మరమత్తుల కారణంగా ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు శ్రీరామ కాలనీ, గౌస్ నగర్, ఆర్ఆర్ మసాలా, సోనీ గ్రూప్, నూరి నగర్, జిఎంఆర్, మామిడిపల్లి, ఫోనిక్స్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే కలకొండలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం కాలేదు

## - కలకొండ మాజీ సర్పంచ్ గౌర్రె పవన్‌కుమార్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 21): మాడ్గుల మండలం కలకొండ గ్రామంతో పాటు సమీప గ్రామాలు, తాండాల రైతులు, వినియోగదారుల ఇబ్బందులను గుర్తించి గత బిఆర్ఎస్ ప్రభుత్వహాయంలో అప్పటి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ సహకారంతో కలకొండకు విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరైనట్లు కలకొండ మాజీ సర్పంచ్ గౌర్రె రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ నిర్మాణానికి అప్పటి మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిధిగా హాజరై సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ సైతం పూర్తిచేసినప్పటికి కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే సబ్‌స్టేషన్ నిర్మాణం జరుగలేదని ఆయన వివరించారు. ఈ మేరకు బుధవారం మాజీ సర్పంచ్ పవన్‌కుమార్‌రెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ కలకొండలో సబ్‌స్టేషన్ నిర్మాణానికి అవసరమైన భూమిని ఇవ్వ డానికి అప్పట్లో రైతులు ఒప్పుకోకపోవడంతో అప్పటి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ సదరు రైతు కుటుంబీకుల్లో ఇద్దరికి ప్రభుత్వం ద్వారా దళితబంధు మంజూరుచేయిస్తామని హామి ఇచ్చాకనే సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ జరిగిందని, ఆ తరువాత ఎన్నికల కోడ్ కారణంగా రైతులకు దళితబంధు మంజూరుచేయించకపోవడంతో సబ్‌స్టేషన్ నిర్మాణం విషయంలో అధికారులు, కాంట్రాక్టర్ అంత ఆసక్తి చూపలేదని మాజీ సర్పంచ్ వివరించారు. ఇప్పటికైనా స్థానిక రైతులు, వినియోగదారుల ఇబ్బందులను దూరం చేసేలా కాంట్రాక్టర్ కలకొండలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం చేపడుతుండడం ఆనందకరమని మాజీ సర్పంచ్ పవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

# సైబర్ నేరాలు ఆన్‌లైన్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలి

## గ్రీన్ ఫార్మాసిటీ సీఐ సత్యనారాయణ




కందుకూరు, మేజర్‌న్యూస్(జనవరి 21): సైబర్ నేరాలు ఆన్‌లైన్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలని గ్రీన్‌ఫార్మాసిటీ సీఐ సత్యనారాయణ అన్నారు. ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని మీర్‌ఖాన్ పేట్‌లో ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలు, బ్యాంక్ సదుపాయాలు గురించి వివరించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తీసుకోవాలని, గుర్తు తెలియని వ్యక్తులకు పోన్ చేస్తే బ్యాంక్ ఖాతా, పాన్‌కార్డు, ఆధార్‌కార్డు, వ్యక్తిగత వివరాలు ఎట్టిపరిస్థితిలో చెప్పొద్దన్నారు. ఏదైనా సమాచారం కోసం1930 లేదా 100 కు కాల్ చేయాలని సూచించారు. ★ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన సద్వినియోగం చేసుకోవాలి: ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌బిఐ మేనేజర్ ఆర్ఎల్ఎన్ శాస్త్రీ సూచించారు. 18 నుండి 70 సంవత్సరాలు వయస్సు ఉన్నవారు 20 రూపాయలు కట్టుంటే ప్రమాదవశాత్తు చనిపోతే 2 లక్షల బీమా వర్తిస్తుందన్నారు. 18 నుండి 50 సంవత్సరాలు ఉన్నవారు 436 రూపాయలు కట్టుంటే ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా వర్తింస్తుందన్నారు. కుర్మిద్ద గ్రామానికి చెందిన పంది సత్తమ్మ ప్రమాదంలో చనిపోవడంతో నామినిగా ఆమె భర్తకు 2 లక్షల రూపాయల చెక్కు ఇవ్వడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్.ఐ సైదు లు, ఉపసర్పంచ్ పంతం మల్లేష్ యాదవ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతులు వ్యవసాయ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి

## ★మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్



కందుకూరు,మేజర్‌న్యూస్( జనవరి 21): ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న వ్యవసాయ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సబావత్ కృష్ణ నాయక్ తెలిపారు. బుధవారం కందుకూరు రైతువేదికలో కందుకూరు మండలంలోని 8 మంది రైతులకు యాంత్రకరణ పథకం ద్వారా రాయితీపై వచ్చిన పరికరాలను కృష్ణ నాయక్,మహేశ్వరం సహాయ వ్యవసాయ సంచాలకురాలు సంధ్యారాణి, వైస్ చైర్మన్ యాదయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు విష్ణువర్ధన్‌రెడ్డి, యుగేందర్ గౌడ్,సురేందర్, ప్రశాంత్ కుమార్,పుష్ప దర్శన్‌లతో కలిసి అందించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ...వ్యవసాయ యాంత్రికరణ పథకం ద్వారా రైతులకు ఉపయోగకరంగా చేకూరుతాయన్నారు. చిన్న సన్నకారు రైతులు ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులకు ఈపథకం ద్వారా 50 శాతం సబ్సిడీ పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సరిత, మండల వ్యవసాయ అధికారి లావ ణ్య, ఏఈవోలు రాజు,జగదీశ్వర్ చారీ, రాఘవేందర్ చారీ, ఎం.హరినాథ్,లబ్దిదారులు మల్లేష్, జంగయ్య, నగేష్,సురేందర్‌రెడ్డి, మంజుల, సర్పంచ్ మండల కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

# పశువైద్య శిభిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## ★సర్పంచ్ సురమోని లలిత కుమార్



కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 21): పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు గర్భకోశ వ్యాధి చికిత్సా శిభిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సురమోని లలితకుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని చిప్పలపల్లిలో పశు గణాభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న శిభిరంలో ఎదకు వచ్చిన 5 పాడి పశువులకు డిజిటల్ ఏఐ గన్ ఉపయోగించి ప్రకృతి గర్భాదారణ చేయడం, ఎదకురాని 28 పశువులకు చికిత్స చేశారు. 12 గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించడ ం జరిగింది,65 లేగ దూడలు,దుడ్డెలకు నట్ట నివారణ మందులు త్రాగించారు. కార్యక్రమంలో మండల పశువైద్య అధికారులు డాక్టర్ షాహిన్‌షేక్, డాక్టర్ సంధారాణి, డాక్టర్ దీప్తి, ఉపసర్పంచ్ ఎర్ర లావణ్య, గోపాలమిత్ర సూపర్‌వైజర్ లక్ష్మయ్య, గోపాల మిత్రలు ఆరీఫ్,సిబ్బంది వసంత,అప్సర్, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి : ఎస్సై తేజస్వి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 21) : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎస్సై తేజస్వి అన్నారు. శ్రీసాయి చైతన్య హైస్కూల్ వార్షిక క్రీడోత్సవం -2026ను బుధవారం ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని, క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు శారీరక దృఢత్వంతో పాటు మానసీక స్థైర్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. క్రీడల్లో రాణిస్తే మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ నర్సింహ్మారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.




భాషోపాధ్యాయ ఎస్ఎల్‌టీఏ 2026 సంవత్సరం క్యాలెండర్‌ను బుధవారం జిల్లా అధ్యక్షులు డా.ఎండి బషీర్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ శర్మ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ మోహన్‌రెడ్డి, కరణాకర్ ఎండి అబ్దుల్లా, గ్లోరీ, శాంత కుమారి, శ్రీవాణి, గిరిజ హసుహోద్దిన్ తదితరులు పాల్గొన్నారు. మేజర్‌న్యూస్,కందుకూరు

## సిఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

### రాంపూర్ సర్పంచ్ చెక్కల తిరుపతయ్య



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 21):** సిఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఆపత్కాలంలో అండగా ఉంటుందని రాంపూర్ సర్పంచ్ చెక్కల తిరుపతయ్య అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని రాంపూర్ గ్రామపంచాయతీకి చెందిన కడెంపల్లి హన్మయ్యకు సిఎం సహాయ నిధి ద్వారా వచ్చిన రూ. 88వేల పత్రాన్ని బుధవారం సర్పంచ్ చెక్కల తిరుపతయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపత్కాలంలో పేద ప్రజలకు మెరుగైన వైద్యం తీసుకోవడానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగకరం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లక్ష్మయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్ర గొల్ల సత్తయ్య, వార్డు సభ్యుడు పళ్ళ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్

### చౌడాపూర్ గ్రామ సర్పంచ్ పరిగి నవీన్ కుమార్



**చౌడాపూర్,మేజర్ న్యూస్( జనవరి 21):** చౌడాపూర్ మండల కేంద్రంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ...నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక భరోసాను కల్పిస్తూ వారి యొక్క జీవన అభివృద్ధికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తోడ్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,కిసాన్ సేల్ అధ్యక్షులు మాసయ్య,గ్రామ కమిటీ అధ్యక్షుడు గోపాల్,హనుమంత్, యాదయ్య,శ్రీను,నరేష్,ప్రభాకర్,మణికంఠ,బాలరాజ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులు సాంఘిక శాస్త్రంపై పట్టు సాధించాలి

### మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్




**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 21):** విద్యార్థులు సాంఘిక శాస్త్రంపై పట్టు సాధించాలని కుల్కచర్ల మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్ పేర్కొన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం సోషల్ ఫోరం మండల అధ్యక్షుడు వెంకటేష్ ఆధ్వర్యంలో మండల స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... సమాజ అవగాహనకు సాంఘిక శాస్త్రం తప్పనిసరి అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. తెలుగు మీడియం నుండి ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానంలో విజేతలుగా సాల్వీడ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఐశ్వర్య,అక్షిత,శైలజ ప్రతిభను చాటారు. ఇంగ్లీష్ మీడియం నుండి ప్రథమ, ద్వితీయ స్థానంలో ముజాహిద్ పూర్ పాఠశాల విద్యార్థులు దినేష్, పూజ బహుమతులు పొందగా, తృతీయ బహుమతి పుట్టపహాడ్ పాఠశాల విద్యార్థి హరిహరన్ మరియు బండవెల్కిచర్ల విద్యార్థి ముస్తాకిన్ లు పొందారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు రమేష్, సోషల్ ఫోరమ్ ప్రధాన కార్యదర్శి అజ్మత్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు భాస్కర్, శ్యామ్, శ్రీనివాస్, రాము, మోహన్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




## గ్రామాలే దేశానికి పునాది

### హిట్స్ ఫార్మసీలో ఉన్నత భారత అభియాన్ : చైర్మన్ అరిమండ సిధార్థ రెడ్డి




**కీసర, మేజర్ న్యూస్ (జనవరి 21):** కీసర మండలం బోగారం గ్రామంలోని హలీలీ మేరీ ఇన్విట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (హిట్స్) కాలేజ్ ఆఫ్ ఫార్మసీ నందు మంగళవారం ఉన్నత భారత అభియాన్ ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల చైర్మన్ అరిమండ సిధార్థ రెడ్డి, ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉన్నత భారత అభియాన్ ప్రాంతీయ (ఆంధ్ర?తెలంగాణ) సమన్వయకర్త డా. దేబేంద్రనాథ్ దాస్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అరిమండ సిధార్థ రెడ్డి మాట్లాడుతూ, భారత ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక కార్యక్రమాలలో ఉన్నత భారత అభియాన్ అత్యంత ప్రజోపయోగకరమైన కార్యక్రమమని పేర్కొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని, సామాజిక బాధ్యతను పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు కళాశాలలో జరగడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను, దానికి ఉన్న అవసరాన్ని హిట్స్ ఉన్నత భారత అభియాన్ కార్యక్రమ సమన్వయకర్త డా. రాజప్రకాశ రావు, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డా. అలివేలు శామల విద్యార్థులకు వివరించారు. గ్రామాల అభివృద్ధిలో విద్యాసంస్థల పాత్ర కీలకమని, విద్యార్థులు క్షేత్రస్థాయి అనుభవం ద్వారా నేర్చుకోవాలని సూచించారు. ముఖ్య అతిథి డా. దేబేంద్రనాథ్ దాస్ మాట్లాడుతూ... ఉన్నత భారత అభియాన్ ద్వారా విద్యాసంస్థలు గ్రామాలతో, గ్రామ ప్రజలతో మమేకమై వారి జీవన స్థితిగతులను అంచనా వేసి జీవన ప్రమాణాల పెంపుకు అవసరమైన కార్యక్రమాలను రూపొందించడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. దీర్ఘకాలిక వ్యాధుల నివారణ, మానసిక వికాసం, శిశు ఆరోగ్యం, పోషకాహారం, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్యం వంటి అంశాలు ఈ పథకం పరిధిలోకి వస్తాయని వివరించారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అని పేర్కొన్న ఆయన, విద్యార్థుల హృదయం ఆలోచన చేతుల మధ్య సమన్వయం ఎంతో ముఖ్యమని అన్నారు. కేవలం పుస్తక జ్ఞానంతో కాకుండా ప్రయోగాత్మక విద్యను అలవర్చుకోవాలని సూచించారు. గ్రామాలకు వెళ్లి ప్రజల సమస్యలను సర్వే రూపంలో సేకరించి, వాటిని నమోదు చేసి ప్రాజెక్టు నివేదికగా రూపొందించడం విద్యార్థుల వ్యక్తిగత పురోగతికి దోహదపడుతుందని తెలిపారు. ఉన్నత భారత అభియాన్‌ను కేంద్ర ప్రభుత్వం 2014 సంవత్సరంలో ప్రారంభించిందని, గ్రామాలు మరియు పట్టణాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు. డా. అబ్దుల్ కలాం ప్రతిపాదించిన 'పురా' దృష్టికోణం (గ్రామాలలో పట్టణ సౌకర్యాల కల్పన) ఈ పథక రూపకల్పనకు ప్రేరణగా నిలిచిందని పేర్కొన్నారు. కీసర, తిమ్మాయిపల్లి, నర్సింపల్లి, రాంపల్లి, మాధారం అనే ఐదు గ్రామాలను సర్వే కోసం ఎంపిక చేసినందుకు హోలీ మేరీ ఇన్‌స్టిట్యూషన్స్ యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారిలో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో హిట్స్ ప్రిన్సిపాల్ డా. జె.బి.వి. సుబ్రహ్మణ్యం, డీన్ డా. పి. చంద్రశేఖర్, సీనియర్ ప్రొఫెసర్ డా. ఆర్. నరసింహారావు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జెఈఈ (మెయిన్) పరీక్షలు పకడ్బందీగా జరగాలి

- అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 21):** జెఈఈ (మెయిన్) 2026 పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా, పకడ్బందీగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఘట్కేసర్ మండలంలో జెఈఈ మెయిన్ పరీక్షలు నిర్వహిస్తున్న సిద్ధార్థ కాలేజీ, నల్లమల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు కల్పిస్తున్న సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, నిర్వహణ విధానాలపై అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 21 నుంచి 29 వరకు నిర్వహిస్తున్న జెఈఈ (మెయిన్)?2026 పరీక్షల కోసం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మొత్తం 13 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించాలన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు ఎలక్ట్రానిక్ పరికరాలు, వాచీలు తీసుకురాకూడదని, కేంద్రాల పరిసరాల్లోని జిరాక్స్ షాపులు మూసివేయాలని ఆదేశించారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో మెడికల్ టీం ఏర్పాటు చేశారా, పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉందా అనే అంశాలపై అధికారులను ఆరా తీశారు. ఈ తనిఖీల కార్యక్రమంలో ఘట్కేసర్ తహసీల్దారు చంద్రశేఖర్, సంబంధిత శాఖల అధికారులు, కాలేజీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియను నెలాఖరులోగా పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 21):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా 2002 నుంచి ఉన్న ఓటరు జాబితాను 2025 ఓటరు జాబితాకు అనుగుణంగా సవరించే మ్యాపింగ్ ప్రక్రియను, తక్కువ శాతం నమోదైన నియోజకవర్గాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సంబంధిత తహసీల్దార్లను ఆదేశించారు. బుధవారం కీసర తహసీల్దారు కార్యాలయ సమావేశపు హాల్లో ఓటరు జాబితా అనుసంధాన (మ్యాపింగ్) ప్రక్రియ పురోగతిపై అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, కీసర ఆర్డిఓ రాజేష్ కుమార్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మ్యాపింగ్ శాతం తక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, నిర్ణీత గడువులోగా తప్పనిసరి గా పూర్తి చేయాలని ఎఈఆర్ఓలను ఆదేశించారు. ఎఈఆర్ఓలు పూర్తి బాధ్యత తీసుకొని బిఎల్ఓలకు రోజువారీ లక్ష్యాలను నిర్దేశించి మ్యాపింగ్ ప్రక్రియను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అలాగే ప్రక్రియ నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి తగిన సూచనలు, సలహాలు అందించారు. ఈ సమీక్షా సమావేశంలో కీసర తహసీల్దారు యాదగిరి, శామీర్‌పేట్ తహసీల్దారు సుచరిత, ఘట్కేసర్ తహసీల్దారు చంద్రశేఖర్, మేడిపల్లి తహసీల్దారు కృష్ణ చైతన్య, మేడ్చల్ తహసీల్దారు భూపాల్, ఎంసీ పల్లి డీటీ సునీల్, మున్సిపల్ కమిషనర్లు, సూపర్‌వైజర్లు, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

– గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మహాత్మాగాంధీ పేరుతో కొనసాగించాలి : తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి



పెద్దేముల్,మేజర్ న్యూస్ (జనవరి 21): పేదల పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. బుదవారం పెద్దేముల్ మండల కందనెల్లి గ్రామంలో (ఎంజీయన్‌ఆర్‌ఈజీఏ)పథకానికి వ్యతిరేకంగా నిర్వహించే ర్యాలీలో ఎమ్మెల్యే ముఖ్య అథితిగా హజరై మాట్లాడుతూ 2005 సంవత్సరంలో యుపీఏ చైర్ పర్సన్ సోనియగాంధీ , అప్పటి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారు పేదరికాన్ని తగ్గించడానికి , పేదల సంక్షేమం కోసం, పేదలు రెండు పూటలు భోజనం చేయాలని, వలసలు తగ్గించాలన్న ఉద్దేశంతో అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని మహత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హమి పథకం తీసుకరావడం జరిగిందన్నారు. ఆలాంటి పథకాన్ని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) పేదలకు వ్యతిరేకంగా పథకాన్ని నిర్వీర్యం చేయాలన్న ఉద్దేశంతో మహత్మాగాంధీ పేరుతో ఉన్న పథకాన్ని మార్చి జీ రామ్ జీ చట్టాన్ని తీసుక వచ్చిందన్నారు. 100 శాతం కేంద్ర ప్రభుత్వ నిధులతో నడుస్తున్న పథకాన్ని 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని పెట్టి పథకాన్ని తూట్లు పోడుస్తుందని మండి పడ్డారు. గతంలో ఉపాధి హమి పథకం ఏ విదంగా కోనసాగిందో అదే విదంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దారాసింగ్, కోటపల్లి ఏఎంసీ చైర్మన్ ఆంజయ్య, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, గాజీపూర్ నారాయణరెడ్డి, ఉప్పరి మల్లెశం, రియాజ్, గ్రామ సర్పంచ్ యాదమ్మతో పాటు తదితరులు పాల్గోన్నారు.



## అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా బుర్థుల యాదయ్య..



శంకర్‌పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 21)ః రంగారెడ్డి జిల్లా అంబేద్కర్ యువజన సంఘం (2026–28) అధ్యక్ష ఎన్నికలు సోమవారం ప్రొద్దుటూరు గ్రామం, శంకర్‌పల్లి మండలంలో సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రొద్దుటూర్ గ్రామం తీవ్ర సామాజిక ఆర్థిక కష్టాలను ఎదుర్కొంటున్న సుమారు నలభై సంవత్సరాల క్రితం, యువతను ఏకతాటిపైకి తెచ్చి సమానత్వం, హక్కుల సాధన, సామాజిక చైతన్యమే లక్ష్యంగా అంబేద్కర్ ఆశయాలతో ఈ సంఘాన్ని స్థాపించారు. సంఘ స్థాపన సమయంలో గ్రామానికి చెందిన స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ హోం శాఖ మంత్రి పి. ఇంద్రారెడ్డి ఈ సంఘాన్ని ప్రారంభించారు. అధ్యక్ష పదవికి జరిగిన పోటీలలో బుర్థుల యాదయ్య 26ఓట్ల మోజారిటితో ఘన విజయం సాధించగా ఉపాధ్యక్ష పదవికి బుర్థుల సాయికిరణ్‌ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మాజీ అధ్యక్షులు బి. రాజు, ఉపాధ్యాక్షులు నాని మహేష్, ఎం.విక్రమ్, క్రాంతి యూత్ మాజీ అధ్యక్షులు నాని ప్రభాకర్, సినియర్ సభ్యులు బుర్థుల శ్రీకాంత్, నాని నందు, బుర్థుల వెంకటయ్య, నానిసాయిలు, నక్క జంగయ్య, బుర్థుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకా,బెడ్ ద్వారకాలో భగవద్గీత పారాయణం చేసిన వికారాబాద్ గీతా వాహిని బృందం

▶▶ త్వరలో మధుర,పూరి జగన్నాథ్ ఆలయాల్లో భగవద్గీత పారాయణం ▶▶ ప్రతి ఒక్కరూ భగవద్గీత చదవాలి :టి.శ్రీదేవి





వికారాబాద్,మేజర్‌న్యూస్(జనవరి21)ఃభగవద్గీత ప్రచారంలో భాగంగా గీతా వాహిని వికారాబాద్ అనంతగిరి జిల్లా ఆధ్వర్యంలో ద్వారకాలో మరియు బెడ్ ద్వారకలో సంపూర్ణ భగవద్గీత పారాయణం నిర్వహించారు. గతంలో సంపూర్ణ భగవద్గీత పారాయణం కురుక్షేత్రంలో , అయోధ్యలో మరియు యాదగిరిగుట్టలో, ముచ్చింతలో నిర్వహించారు. భగవద్గీత ప్రపంచంలోనే జీవిత సత్యాన్ని బోధించే గ్రంథం భగవంతుడు స్వయంగా చెప్పినటువంటి ఈ ఉపదేశం వల్ల అందరి ప్రజల యొక్క సంక్షేమము మరియు వ్యక్తిత్వ నిర్మాణము మన జీవితంలో వచ్చే అనేక సమస్యలకు పరిష్కారం చూపించే గ్రంథం ఇట్టి గ్రంధాన్ని ఇటీవల మనదేశంలో పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టడం గర్వించదగినటువంటి విషయం.ప్రపంచంలోని ఎన్నో దేశాలలో ఈరోజు భగవద్గీతను తమ భాషలలోకి అనువదించి చదువుతున్నటువంటి విషయం మనందరికీ తెలిసిందే. ఇట్టి భగవద్గీతను రాబోయే రోజులలో భావితరాలకు అందించే విధంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగానే శ్రీకృష్ణునికి సంబంధించిన స్థలాలలో ఈ సంపూర్ణ భగవద్గీత పారాయణం నిర్వహించడం జరుగుతుంది. రాబోయే రోజులలో శ్రీకృష్ణ జన్మస్థానమైన మధుర మరియు పూరి జగన్నాథ్ ఆలయాలలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఈ సందర్భంగా అధ్యక్షురాలు టి.శ్రీదేవి తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గీత వాహిని ఉపాధ్యక్షురాలు ఎం.లావణ్య,కోశాధికారి వి.వరలక్ష్మి, విజయ, మాధురి, సునీత, స్వరూప,ఝాన్సీ రాణి, నీరజ, కరుణ, స్వాతి, లక్ష్మి, సంజీవరాణి, సరిత, సరల, జాగృతి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.సదానంద రెడ్డి,సిద్ధార్థ కాలేజ్ డైరెక్టర్ జయదేవ్, అమరేందర్ రెడ్డి, శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మేటి కుటుంబీకుల సహకారంతో.. ఈనెల 24న ఆర్కపల్లిలో ఉచిత కంటిపొర చికిత్స శిబిరం

★ప్రజలంతా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఆర్కపల్లి సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 21): మాడ్గుల మండలం నర్సంపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ తుమ్మేటి బాల్‌రెడ్డి కుటుంబీకుల ఆధ్వర్యంలో చెన్నై శంకరానేత్రాలయ వారి సహకారంతో ఈనెల 24న ఆర్కపల్లి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటుచేస్తున్నట్లు ఆర్కపల్లి సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి తెలిపారు. ఈనెల 24 నుండి 30వ తేది వరకు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించే ఈ శిబిరంలో కంటిశుక్లాల సమస్యలకు శంకరా నేత్రాలయ వారిచే ఉచితంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్కపల్లిలో ఈనెల 24నుండి ప్రారంభం కానున్న ఉచిత కంటి వైద్యశిబిరం వివరాలను బుధవారం సర్పంచ్ మేజర్‌న్యూస్‌తో వెల్లడిస్తూ ఈ శిబిరంలో పరీక్షల అనంతరం కంటి శుక్లాల ఆపరేషన్లు అవసరమని గుర్తించిన వారికి ఈనెల 27 నుండి 31 వరకు శంకరా నేత్రాలయ వైద్యబృందం ఆధ్వర్యంలో ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. దశాబ్దాల కిందట అఎమెరికాలో స్థిరపడ్డ నర్సంపల్లి గ్రామానికి చెందిన తుమ్మేటి బాల్‌రెడ్డి కుటుంబీకులు తుమ్మేటి భారతి, డాక్టర్ బాల్‌రెడ్డి, డాక్టర్ తుమ్మేటి తులికజైన్, లాయర్ ఉపేందర్‌రెడ్డి, డాక్టర్ తుమ్మేటి ఆమిభలోడియా, డాక్టర్ కుమార్‌రెడ్డిల ఆర్థిక సహకారంతో కంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న పేదల సౌకర్యార్థం ఈ శిబిరం ఏర్పాటుచేస్తున్నట్లు వివరించారు.ఆర్కపల్లితో పాటు సమీప గ్రామాలు, తాండాల ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినీయోగం చేసుకోవాలని సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి కోరారు.

## విభేదాలు వీడి సమన్వయంతో పనిచేయాలి

▶▶ వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు విజయమే లక్ష్యం

▶▶ గడపగడపకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

▶▶ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 21): నాయకులు విభేదాలు వీడి సమన్వయంతో పనిచేయాలని మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. బుధవారం తుక్కుగూడలోని కెఎల్ఆర్ కార్యాలయంలో కందుకూరు మండల కో–ఆర్డినేటర్స్, సర్పంచ్‌లు, నాయకులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ..కందుకూరు మండలంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజాబలం ఉందని సర్వే నివేదికలు చెబుతున్నాయన్నారు. వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ అభర్థుల ఎంపికలోనూ గెలుపు గుర్రాలకే టికెట్లు ఇస్తామని మరోసారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. సీనియర్ నాయకులు, సర్పంచ్‌లు,కొత్తగా పార్టీలో చేరిన నాయకుల మధ్య సమన్వయం లోపం ఉండొద్దని సూచించారు.కలిసికట్టుగా పని చేస్తే జడ్పీటీసీ, 16 ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకోవచ్చన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఎలాంటి అభివృద్ధి చేయకుండా ప్రజలను మభ్యపెట్టి మాయ,మాటలతో ఓట్లు కొడుతున్నారని మీడియా, సమాజిక మాధ్యమాల ద్వారా ఎండగట్టాలని యువకులకు సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరుతున్నాయని, ఇందిరమ్మ ఇండ్లు పేద మధ్యతరగతి వారికి అందాయని కెఎల్ఆర్ గుర్తు చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధానకార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సబావత్ కృష్ణ నాయక్, మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి,యుగేందర్ గౌడ్, సరికొండ మల్లేష్, రామచంద్రారెడ్డి, సర్పంచ్‌లు విస్లావత్ శ్రీనునాయక్, పల్స మహేష్ గౌడ్,సురేష్ నాయక్, నాయకులు దయ్యాల శ్రీకాంత్, సయ్యద్ అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్వల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



కొందుర్గు, మేజర్‌న్యూస్(జనవరి 21): ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని భవానీ ఇండెన్‌గ్యాస్ ఏజెన్సి యజమాని జటావత్ మంగులాల్ నాయక్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం ఆవరణలో ఉజ్వల యోజన పథకంలో భాగంగా కొందుర్గు, జిల్లేడ్–చౌదరిగూడ మండలాలకు చెందిన 40 మంది లబ్దిదారులకు ఉచితంగా సిలిండర్, స్టవ్, రెగ్యులేటర్లను అందజేశారు. ఈ సందర్భంగా భవానీ ఇండెన్‌గ్యాస్ ఏజెన్సి యజమాని మంగులాల్ నాయక్ మాట్లాడుతూ మహిళలకు వంట కష్టాలకు తీర్చేందుకు, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకంలో భాగంగా గ్యాస్ కనెక్షన్లను, ఉచితంగా అందజేయడం జరుగుతుందని, రేషన్ కార్డు ఉండి, గతంలో గ్యాస్ కనెక్షన్ లేనివారు, ఈ పథకానికి అర్హులని తెలిపారు. కార్యక్రమంలో రెండు మండలాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి...

● ముందే ఉంటది మృత్యువు-చూసి వెళ్ళండి..: ఎస్సై భరత్ రెడ్డి



**పూడూర్, మేజర్ న్యూస్,(జనవరి 21):**రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై భరత్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ స్నేహ మేహ్రా ఆదేశానుసారం బుధవారం మండల పరిధిలోని చిలాపూర్ గేట్ సమీపంలో రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు సేఫ్టీ,డ్రంక్ అండ్ డ్రైవ్ పైన ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మద్యం మత్తులో వాహనాలు నడిపి బంగారు భవిష్యత్తును చిన్నాభిన్నం చేసుకోవద్దని సూచించారు.పోలీస్ నిబంధనలు,రోడ్డు సేఫ్టీని పాటించకుండా ర్యాష్ డ్రైవింగ్ చేసి కుటుంబాలలో విషాదం నింపరాదన్నారు.ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని తెలిపారు. యువకులు సరదాల కోసం చేసే పనులు మీ బంగారు భవిష్యత్తును నాశనం చేస్తాయని సూచించారు.ప్రతి ఒక్కరూ తమ తమ కుటుంబాలకు క్షేమంగా చేరుకోవాలని ఆరైవ్-ఆలైవ్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో లింగప్ప, యాదగిరి గౌడ్, జాఫర్, శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పెంటయ్య, మల్లేష్,నిరంజన్,మహేష్, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఉపాధి హామీ పనులను సద్వినియోగించుకోవాలి

### సర్పంచ్ లావణ్య రామాంజనేయులు



**చౌడాపూర్,మేజర్ న్యూస్( జనవరి 21):** చౌడాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో MGNREGS లో భాగంగా ఉపాధి హామీ పనులను మల్కాపూర్ గ్రామ సర్పంచ్ సిహెచ్ లావణ్య రామాంజనేయులు,జిల్లా ఉప సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులు,నర్సరీ పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హామీ పనులను ఉపయోగించుకొని ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రేణుక ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## అక్రమ ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు



**ధారూర్,మేజర్ న్యూస్ (జనవరి 21):** మండల పరిధిలోని గట్టేపల్లి సమీపంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను జిల్లా టాస్క్ ఫోర్స్, ధారూర్ పోలీసులు బుధవారం పట్టుకున్నారు. ఎస్సై రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గట్టుపల్లి శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి రెండు ట్రాక్టర్లను పట్టుకున్నారు. వీటిని పోలీస్ స్టేషన్ కు తరలించి యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# సమాజ శ్రేయస్సు కోసమే కార్డన్ సెర్చ్





● తాండూరు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య

● 17 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు డీఎస్పీ వెల్లడించారు

**యాలాల మేజర్ న్యూస్ :(జనవరి 21)** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీస్ ఆదేశాల మేరకు, తాండూర్ డీఎస్పీ యాదయ్య ఆధ్వర్యంలో యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలోని కోకట్ గ్రామం ఇందిరమ్మ కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్?ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తాండూర్ టౌన్ సిఐ సంతోష్ కుమార్,కరణ్ కోట్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి తాండూర్ సబ్ డివిజన్?కు చెందిన 8 మంది ఎస?లు విఠల్ రెడ్డి,విఠల్ శంకర్,రాథోడ్ వినోద్,నూమన్ అలీ 50 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.కాలనీలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టిన పోలీసులు, ప్రతి ఇంటిని పరిశీలించి అనుమానితులదవివరాలను సేకరించారు.ఈ తనిఖీ ల్లో సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 17 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు డీఎస్పీ అధికారికంగా వెల్లడించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి తాండూర్ డీఎస్పీ ఎన్.నర్సింగ్ యాదయ్య మాట్లాడుతూ..సమాజంలో శాంతి భద్రతలు పరిరక్షి ంచడమే లక్ష్యంగా కార్డన్ సెర్చ్ నిర్వహించినట్లు డీఎస్పీ తెలిపారు.నేరాలను అరికట్టడం, అనుమా నాస్పద కార్యకలాపాలపై నిఘా పెంచడంలో భాగంగానే ఈ తనిఖీలు చేపట్టినట్లు ఆయన చెప్పా రు. కార్డన్ సెర్చ్ సందర్భంగా ఇళ్లను,వాహనాలను పరిశీలించి అవసరమైన వివరాలు సేకరించారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని,శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యత కీలకమని డీఎస్పీ నర్సింగ్ యాదయ్య అన్నారు."నేర రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలి. వాహనదారులు తప్పనిసరిగా ఆర్.సి,ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి పత్రాలను కలిగి ఉండాలి" అని ఆయన హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా గ్రామాల్లో సిసి కెమెరాల ప్రాముఖ్యతను డీఎస్పీ వివరించారు.మూడో కన్నుగా పిలవబడే సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా దొంగతనాలు అసాంఘిక కార్యకలాపాలను అరికట్టవచ్చని గ్రామస్తులకు అవగాహన కల్పిం చారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులకు ఓటిపి (ఓటీపీ)లు చెప్పవద్దని సూచించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధా నంలో పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబా టులో ఉంటారని,పోలీసులకు ప్రజలకు మధ్య సమ న్వయం పెరగడానికే ఇలాంటి కార్యక్రమాలు నిర్వ హిస్తున్నామని డీఎస్పీ యాదయ్య స్పష్టం చేశారు.

# పేదరికం చదువుకు అడ్డుకాకూడదు...

● ఫిజియోథెరపీ విద్యార్థికి 'ఆర్బిఓఎల్' ఆర్థిక చేయూత

● విద్యార్థికి అండగా నిలిచిన ఆర్బిఓఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి

**యాలాల మేజర్ న్యూస్:(జనవరి 21)** ఫిజియోథెరపీ విద్యార్థికి ఆర్బిఓఎల్ ఆర్థిక చేయూత రూ. 21,000 అందజేసిన మేనేజింగ్ డైరెక్టర్ బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో తమ వంతు సహాయం అందిస్తున్నట్లు ఆర్బిఓఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.యాలాల ప్రజాజ్యోతి పాత్రికేయుడు



విజయ్ కుమార్ కుమారుడు శరత్ చంద్ర ఇటీవల ఫిజియోథెరపీ (బి.పీ.టీ) కోర్సులో పట్నం మహేం దర్‌రెడ్డి కళాశాలలో సీటు సాధించారు. అయితే,పైచదువులకు ఆర్థిక ఇబ్బందు లు ఎదుర య్యాయి. ఈ విషయం తెలుసుకున్న ఆర్బీఓఎల్ ఎండీ బుయ్యని. సరళారెడ్డి సాయం అందించేందుకు ముందుకు వచ్చారు.విద్యార్థి తండ్రి విజయ్ కుమార్ కు నగదు ఆర్థిక సాయంగా అందజేసి పెద్ద మనసు చాటుకున్నారు.ఈ సందర్భంగా "ప్రతిభ ఉన్న విద్యార్థులకు పేదరికం అడ్డుకాకూడదని,ఉన్నత లక్ష్యాలను సాధించాలనే పట్టుదల ఉన్న విద్యార్థులకు తమ సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.శరత్ చంద్ర చదువులో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తమకు అండగా నిలిచిన ఆర్బిఓఎల్ మేనేజింగ్ డైరెక్టర్ కు విద్యార్థి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తాండూరు మున్సిపల్ కమిషనర్ యాదగిరి బదిలీ

### కొత్త కమిషనర్‌గా రానున్న మధుసూదన్ రెడ్డి

**తాండూరు, మేజర్ న్యూస్ (జనవరి 21):** వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న యాదగిరి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కొత్తగా పి. మధుసుదన్ రెడ్డి ఇక్కడకు రానున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నాడు పెద్ద ఎత్తున మున్సిపల్ కమిషనర్స్ ను బదిలీ చేశింది.ఇందులో భాగంగానే తాండూరు మున్సిపల్ కమిషనర్ కూడా బదిలీ అయ్యారు. బదిలీ ఐన కమిషనర్ యాదగిరి ఇక్కడకు వచ్చి కేవలం ఐదు నెలలు మాత్రమే అవుతుంది. మున్సిపల్ ఎన్నికల నేపత్యంలో రాష్ట్ర సర్కార్ బదిలీలకు శ్రీకారం చుట్టింది.

# వార్షిక క్రీడాపోటీలు ప్రారంభం



**కీసర,మేజర్ న్యూస్,(జనవరి 21):** కీసర సెరినిటి పాఠశాల్లో వార్షిక క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. బుధవారం ఒల్లంపిక్ జ్యోతిని పాఠశాల కరప్పొండెంట్ ఫాదర్ వరప్రసాద్ వెలిగించి క్రీడా కారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల విదార్థులకు సంవత్సరాల నుండి ముండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న క్రీడా పోటీల్లో భాగస్వామ్యం చేస్తున్నట్లు తెలిపారు. పోటీలలో పాల్గొనడానికి ముందుగా ప్రతిరోజు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు శారీరకంగా, మానసికంగా విద్యార్థులు దృడంగా తయారవుతారన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మధు సూదన్, అడ్మిని -స్ట్రేటర్ ఫాదర్ కుమార్, విజయ్, పి.ఈ. టి వెంకటేష్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేలా కేంద్ర ప్రభుత్వం కుట్ర

- మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం పేరు మార్పు నిర్ణయాన్ని కేంద్రం ఉపసంహరించుకోవాలి
- చరికొండలో డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం
- పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు




కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 21): గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించి వలసలు నివారించాలన్న సంకల్పంతో గతంలో ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ నేతృత్వంలోని యూపిఏ ప్రభుత్వం జాతీయ ఉపాధిహామి చట్టాన్ని అమలుచేయగా అట్టి చట్టాన్ని నిర్వీర్యం చేసేలా ప్రస్తుతం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర సాగిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్‌కమిటి అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి ఆరోపించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామి చట్టాన్ని తూట్లు పొడుస్తూ కేంద్రంలోని మోదీ సర్కార్ నూతనంగా తీసుకువచ్చిన వీబీజీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధిహామి చట్టం పేరు మార్పుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ బిల్లును వ్యతిరేకిస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, ఏఐసిసి జనరల్ సెక్రెటరిల పిలుపుమేరకు బుధవారం కడ్తాల్ మండలం చరికొండలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు , ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈసందర్భంగా ప్రజలనుద్దేశించి చల్లా నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామి చట్టం స్థానంలో మోడీ సర్కారు కొత్తగా తీసుకువచ్చిన వీబీజీ – రాంజీ 2025 వికసిత్ భారత్ గ్యారంటీ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామిణ బిల్లును కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఉపాధిహామి చట్టాన్ని నిర్వీర్యం చేయజూస్తున్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆలిండియా కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ దేశ స్వాతంత్రోద్యమ కాలపు జాతి నేతల పేర్లను నిస్సిగ్గుగా తొలగించేందుకు వెనకాడటం లేదంటూ మండిపడ్డారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామిణ ఉపాధి హామి చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో కొత్త చట్టం తీసుకురావటం దుర్మార్గమన్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలంతో బిజెపి ప్రభుత్వం మహాత్మునిపై విద్వేషం వెలగక్కుతుందన్నారు. మతోన్మాదం ప్రతిబింబించేలా కొత్త చట్టాలకు పేర్లు పెడుతుందన్నారు. ఇది భారత దేశ లౌకిక రాజ్యాంగానికి పూర్తి విరుద్ధమన్నారు. ఓవైపు మహాత్మా గాంధీ పేరు తొలగింపు మరోవైపు రాష్ట్రాలపై అదనపు భారం పడుతున్నా ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నోరు మెదపకపోవడం చూస్తుంటే కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకించలేక చతికిలపడిపోయిందా అన్నట్లుగా వుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీల ఆగ్రహానికి గురికాకముందే నూతన చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేత



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 21 ) :గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేలా చూడాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో ఉద్యమకారుల సమస్యలపై చర్చించి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చేలా తనవంతు సహకారం అందజేయాలని బుధవారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెనిగే విష్ణువర్ధన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కారింగుల నరేందర్ గౌడ్, ఇబ్రహీంపట్నం కన్వీనర్ నక్క జంగయ్య గౌడ్, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ అధ్యక్షుడు జోర్కరామ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జాగో భాగ్యనగర్ చలో బాలాపూర్ సభను విజయవంతం చేయాలి

**విశ్వహిందూ పరిషత్ భాగ్యనగర్ సెక్రటరీ కళ్లెం రాజేందర్ రెడ్డి**



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 21): బంగ్లాదేశ్, రోహింగ్యాలైనా చొరబాటుదారులను తిప్పి పంపాలని చేపట్టిన జాగో భాగ్యనగర్ చలో బాలాపూర్ ధర్మరక్షణ సభను విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ భాగ్యనగర్ సెక్రటరీ కళ్లెం రాజేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మాజీ బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్ రెడ్డిలు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని టంకరి రాంరెడ్డి ఫంక్షన్ హాల్ లో బిజెపి మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ... రేపటి మన పిల్లల భవిష్యత్తు కోసం నేడే మేల్కొందాం హిందువులారా కదలిరండి అని అన్నారు. మన ఆర్థిక కులవృత్తులపై దాడి, దేశభద్రతకు ముప్పు జరుగుతుందని జిహాదీ మరియు డ్రగ్స్ మాఫియా, లవ్ జిహాద్, ఆర్థిక జిహాద్, ల్యాండ్ జిహాద్, సంస్కృతి ధర్మంపై దాడి జరుగుతుందని సూచించారు. దీనికోసం హిందూ బంధువులు 24 శనివారం బాలాపూర్ గణేష్ చౌక్ దగ్గర నిర్వహించే సభకు తరలిరావాలని తెలిపారు. కార్య క్రమంలో సీనియర్ నాయకులు పల్లె కృష్ణ గౌడ్, తెరేటి లక్ష్మణ్, సాద మల్లారెడ్డి, జిట్ట రాజేందర్ రెడ్డి, గౌర ప్రభాకర్, చిలుకల రఘునందన్, నల్లబోలు నరసింహారెడ్డి, బొక్క సత్యనారాయణ రెడ్డి, దార కుమార్, కళ్లెం సుధాకర్ రెడ్డి, సామల దయాకర్ రెడ్డి, సోమరాజు వెంకటేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు ఉప సర్పంచ్ లు, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

## మాడ్గుల విద్యుత్‌శాఖ ఏఇగా బాధ్యతలు చేపట్టిన ఆలంపల్లి రమేష్

★నూతన ఏఈ రమేష్‌ను సత్కరించి స్వాగతం పలికిన విద్యుత్‌శాఖ ఉద్యోగులు, సిబ్బంది





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 21): మాడ్గుల మండల విద్యుత్‌శాఖ ఏఇగా పనిచేసిన శ్రీనివాసరావు గతకొన్ని రోజుల కిందట బదిలీపై వెళ్ళడంతో ఆయన స్థానంలో షాద్‌నగర్ విద్యుత్‌శాఖ సబ్ ఇంజనీర్‌గా పనిచేసిన ఆలంపల్లి రమేష్ పదన్నతిపై మాడ్గుల ట్రాన్స్‌కో ఏఈగా వచ్చారు. ఈ మేరకు బుధవారం బాధ్యతలు చేపట్టిన నూతన ఏఈ రమేష్‌ను విద్యుత్‌శాఖ ఉద్యోగులు, సిబ్బంది పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈసందర్భంగా నూతన ఏఈ ఆలంపల్లి రమేష్ మాట్లాడుతూ మండలంలో విద్యుత్ సమస్యల పరిష్కారం, వినియోగదారులకు నాణ్యమైన సేవలందించేందుకు శాయశక్తులా కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల లైన్‌మెన్‌లు, సిబ్బంది పందుల సోమయ్యగౌడ్, మైనోద్దీన్, దస్రు, మేరావత్ రవినాయక్, బుర్రి కరుణాకర్, సురేష్, రవీందర్, రవీందర్‌రెడ్డి, శ్రీను, రసూల్, నరేష్, లైన్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్‌రావు, కాంట్రాక్టర్ మోర సోమేష్ , సాయి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడపొద్దు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 21) : మద్యం తాగి వాహనాలు నడపరాదని చేవెళ్ల సివిల్ జడ్జి ఉపాధ్యాయ విజయ్ కుమార్, సీఐ భూపాల్‌శ్రీధర్, తహసీల్దార్ కృష్ణయ్య అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా బుధవారం చేవెళ్ల కోర్టు, తహసీల్దార్, ప్రభుత్వ ఆసుపత్రి కార్యాలయాల్లో వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, మానవ తప్పిదాల వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతాయన్నారు. కార్లు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పక ఉండాలని సూచించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమని సూచించారు. అనంతరం హెల్మెట్ ధరించి వాహనాలు నడిపిన వాహనదారులకు పువ్వులు, పెన్నులు ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శిరీష, కోర్టు, పోలీస్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.




## ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ బిల్డింగ్ నిర్మాణం కొరకు భూమి పూజ



షాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 21)షాబాద్ మండల పరిధిలోని పెద్దవేడు గ్రామంలో షాబాద్ మండల తహసిల్దార్ ఎండి అన్వర్ ఆధ్వర్యంలో అమెజాన్ సహకారంతో ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి బిల్డింగ్ కొరకు భూమి పూజ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ మాట్లాడుతూ... గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అమెజాన్ వారు సహకారం అందిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాగే మున్ముందు కూడ గ్రామాల అభివృద్ధిలో అమెజాన్ వారు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమెజాన్ ప్రతినిధి తాతాజీ, గ్రామ సర్పంచ్ రాజ సులోచన, వార్డు సభ్యులు, దేవేందర్ రెడ్డి, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## షాబాద్ ప్రభుత్వ పాఠశాలలో రెండవ సీఎం కప్ టోర్నమెంట్

**-ఈనెల 22 నుండి ప్రారంభం -గ్రామస్థాయి క్రీడాకారులకు సువర్ణ అవకాశం**

షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 21) షాబాద్ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ క్రీడా ప్రాధికారిక సంస్థ ఆధ్వర్యంలో రెండవ సీఎం కప్ టోర్నమెంట్‌ను ఈ నెల 22వ తేదీన నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ జి.అశోక్,ఉప సర్పంచ్ రాహుల్,పంచాయతీ సెక్రటరీ రాధాకృష్ణ తెలిపారు.ఈ టోర్నమెంట్‌లో గ్రామంలోని క్రీడాకారులు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.పోటీల్లో అథ్లెటిక్స్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, యోగ వంటి క్రీడా విభాగాలు ఉంటాయని వెల్లడించారు. గ్రామస్థాయి పోటీల ద్వారా ప్రతిభావంతులను ఎంపిక చేసి, ఈ నెల 28వ తేదీన జరిగే మండల స్థాయి సీఎం కప్ పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. పాల్గొనే క్రీడాకారులు 22వ తేదీన ఉదయం 10 గంటలకు షాబాద్ బాలుర ఉన్నత పాఠశాలలో హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 8978521281 నంబర్‌ను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

## తోటి ఉపాధ్యాయుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**- షాబాద్ మండల పిఆర్ టియు టియస్ ఆర్థిక సహాయం**



షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 21) షాబాద్ మండల పరిధిలోని తాళ్లపల్లి ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న పిడి బిక్షపతి మరణించిన విషయం తెలిసి పిఆర్ టియు టియస్ మండల శాఖ పిలుపుమేరకు మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో మండల ఉపాధ్యాయులు 75000 వేలు, తాళ్లపల్లి పాఠశాల ఉపాధ్యాయులు 30000 వేలు ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా మండల విద్యాధి కారి లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ... పిఆర్ టి యు టియస్ ఉపాధ్యాయులకు ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. మృతి చెందిన బిక్షపతి కుటుంబానికి హార్థిక భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టియు టియస్ మండల అధ్యక్షులు డేవిడ్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు అంజయ్య, ప్రధాన కార్యదర్శి కృష్ణ, రాష్ట్ర బాధ్యులు ఎల్. నరసింహులు, కే. సుశీల, మండల ఉపాధ్యాయులు నాగిరెడ్డి, అంజయ్య, సంగమేశ్వర్ రెడ్డి, ఖాజా పాషా తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతోమార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 21)పట్టణ కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో బుధవారం మార్కండేయ జయంతిని పురస్కరించుకొని మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు పద్మశాలి సంఘం నాయకులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు, నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కండేయుని జీవితం ప్రతిఒక్కరికి ఆదర్శనీయమని ఆయన చూపిన దారిలో ప్రతి ఒక్కరు పయనించాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు బాలకృష్ణ, చేనేత సహకార సంఘం జిల్లా అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, చేనేత సంఘం నాయకులు మామిడి శెట్టి గోపాల్, గుద్దేటి మహేష్, మస్న ఆనంద్ కుమార్, ఏలే నిరంజన్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాల అంజిరెడ్డి దశదినకర్మకు హాజరైన ప్రముఖులు





**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 21):** బుధవారం జరిగిన జిల్లాల అంజిరెడ్డి దశదినకర్మకు ప్రముఖులు హాజరై నివాళులర్పించారు. ఎదులాబాద్ డివిజన్ ఔషపూర్ కు చెందిన జిల్లాల అంజిరెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా పిపిఆర్ కన్వెన్షన్ లో జరిగిన దశదినకర్మకు ఉమ్మడి ఘట్?కేసర్ మండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు, బంధుమిత్రులు హాజరై కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి అంజిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

## పేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ

- మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి





**ధారూర్,మేజర్ న్యూస్ (జనవరి 21):** పేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు 30 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. వీటితోపాటు వైద్యం కోసం పేదలను ఆదుకునేందుకు 21.27 వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మండల పరిధిలోని లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాన్సింగ్, మాజీ జెడ్పిటిసి సభ్యుడు పట్లోళ్ల రాములు,గ్రామాల సర్పంచులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విద్యకు చేయూత

- ఎస్సీ విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ నమోదు ప్రారంభం
- ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ జి.వినోద్ కుమార్





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 21):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 5 నుంచి 10వ తరగతి చదువుతున్న షెడ్యూల్డ్ కులానికి (ఎస్సీ) చెందిన విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ నమోదు ప్రక్రియపై జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి సమావేశపు మందిరంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా విద్యాశాఖాధికారి ఐ ఐ. విజయకుమారి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జి. వినోద్ కుమార్, మండల విద్యాధికారులు, హెడ్‌మాస్టర్లు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు హాజరయ్యారు. అర్హులైన ప్రతి విద్యార్థికి స్కాలర్‌షిప్ ప్రయోజనాలు అందేలా నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జి. వినోద్ కుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు అమలు చేస్తున్న క్రొత్త స్కీమ్ కింద 5 నుంచి 8వ తరగతుల బాలురకు సంవత్సరానికి రూ.1,000, బాలికలకు రూ.1,500 చొప్పున స్కాలర్‌షిప్ అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే 9, 10వ తరగతుల బాలురు, బాలికలకు సంవత్సరానికి రూ.3,500 చొప్పున మంజూరు చేస్తున్నట్లు వివరించారు. అలాగే రాజీవ్ విద్యాదీవెన పథకం కింద ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న 5 నుంచి 10వ తరగతి ఎస్సీ విద్యార్థులు అర్హులని తెలిపారు. ఈ పథకానికి కుటుంబ వార్షిక ఆదాయం రూ.2,50,000 లోపు ఉండాలని, ఎయిడెడ్ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న 9, 10వ తరగతి ఎస్సీ విద్యార్థులు అర్హులని స్పష్టం చేశారు. స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఆధార్ కార్డు, కులం మరియు ఆదాయం ధృవీకరణ పత్రం, బోనఫైడ్ సర్టిఫికేట్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో పాటు ఆధార్ సీడింగ్ చేసిన బ్యాంక్ లేదా పోస్టల్ ఖాతా వివరాలు తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. సమావేశం అనంతరం కరపత్రికని విడదల చేశారు. అర్హులైన విద్యార్థులు తమ దరఖాస్తులను ఇ పాస్ వెబ్‌సైట్( (https://www.tgepass.cgg.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని, ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జి. వినోద్ కుమార్ తెలిపారు.

# ఎలివేటెడ్ కారిడార్ భూసేకరణలో బాధితులకు న్యాయం

- పునరావాస హక్కుల ప్రకారం నష్టపరిహారం అందజేత
- జిల్లా కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(జనవరి 21):** హైదరాబాద్ నుంచి షామీర్‌పేట వరకు నిర్మించనున్న ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టు భూసేకరణలో భాగంగా ప్రభావిత భూయజమానులకు పునరావాసం మరియు పునరావాస హక్కుల చట్టానికి అనుగుణంగా నష్టపరిహారం అందజేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ మను చౌదరి చేతుల మీదుగా ఈ పరిహారాన్ని బాధితులకు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ మరియు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల గుండా పారడైజ్ జంక్షన్ నుంచి షామీర్‌పేట వరకు సుమారు 18 కిలోమీటర్ల పొడవునా ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి చర్యలు చేపట్టింది. ఇందులో మేడ్చల్ జిల్లాలో అల్వాల్ మండలంలో 1.5 కిలోమీటర్లు, షామీర్‌పేట మండలంలో 4.0 కిలోమీటర్లు కలిపి మొత్తం 5.0 కిలోమీటర్ల పరిధిలో ఈ ప్రాజెక్టు కొనసాగనుంది. ఈ ప్రాజెక్టు కోసం భూసేకరణ ప్రక్రియను 2017 చట్టం 21లో సవరించిన 2013 చట్టం 30 ప్రకారం ప్రారంభించారు. 11(2) కింద తెలంగాణ గెజిట్ నెం. ఎంఎం 06,07,08,09-10 (తేదీ: 24.10. 2024) ద్వారా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసి, హకీంపేట, దేవర యాంజల్, లోతుకుంట, తూముకుంట, అల్వాల్, పోతయి పల్లి గ్రామాలకు చెందిన ప్రభావిత భూ యజమానులందరికీ ఎస్ఈఎస్ సర్వే నిర్వహించారు. భూ యజమానులతో నిర్వహించిన వరుస సమావేశాలు, చర్చల అనంతరం జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా స్థాయి చర్చల కమిటీ పరిహారం మొత్తాన్ని చదరపు గజానికి రూ.90,000గా ఖరారు చేసింది. దీని ప్రకారం 2017 చట్టం?21లోని 11 నుంచి 15 నియమాలతో చదవబడిన U/s30అ-31అ కింద స్వచ్ఛంద సముపార్జన అమ్మకపు ఆర్డర్‌ను ఖఈఇ, ఔఅ (Inds) హైదరాబాద్ వారు 21.01.2026న ఆమోదించారు. ఈ క్రమంలో 21.01.2026న పోతైపల్లి గ్రామం సర్వే నెం.96కు చెందిన 784 చదరపు గజాల భూమికి సంబంధించి ముగ్గురు భూయజమానులకు జిల్లా కలెక్టర్ మను చౌదరి నేరుగా నష్టపరిహారం అందజేశారు. అనంతరం సేకరించిన 784 చదరపు గజాల భూమిని హెచ్ఎండిఏ ప్రతినిధులకు అప్పగించనున్నారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో హైదరాబాద్ మేడ్చల్ ప్రాంతాల మధ్య రవాణా సౌలభ్యం పెరిగి, అభివృద్ధికి మరింత ఊతం లభించనుందని అధికారులు తెలిపారు. భూయజమానుల హక్కులను పరిరక్షిస్తూ పారదర్శకంగా నష్టపరిహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# మేడ్చల్ అంబేద్కర్ భవన భూమి కబ్జాయత్నం

- దళితుల కోసం కేటాయించిన స్థలంపై అక్రమార్కుల కన్ను
- జేసీబీతో వచ్చిన వారిని అడ్డుకున్న కాలనీవాసులు







**మేడ్చల్, మేజర్ న్యూస్(జనవరి 21):** మేడ్చల్ సర్కిల్ పరిధిలోని ఇంద్రనగర్ కాలనీలో దళితుల అభివృద్ధి కోసం కేటాయించిన అంబేద్కర్ భవన భూమిని కొందరు అక్రమార్కులు కబ్జా చేయడానికి ప్రయత్నించిన ఘటన బుధవారం ఉద్రిక్తతకు దారి తీసింది. జేసీబీతో వచ్చిన వారిని కాలనీవాసులు అడ్డుకొని వెనక్కి పంపడంతో కబ్జా యత్నం విఫలమైంది. స్థానికుల వివరాల ప్రకారం 1973లో అప్పటి పాలకులు దళితుల కోసం ఇంద్రనగర్ కాలనీలో 345 గజాల స్థలాన్ని అంబేద్కర్ భవనానికి కేటాయించారు. అనంతరం 1997లో దళితుల సమావేశాలు, సామాజిక కార్యక్రమాల కోసం 80 గజాల విస్తీర్ణంలో శాశ్వత భవనాన్ని నిర్మించారు. ఈ భవనాన్ని అప్పటి రెవెన్యూ శాఖ మంత్రి దేవేందర్ గౌడ్ ప్రారంభించారు. అప్పటి నుంచి మండలంలోని దళితులు ఈ భవనాన్ని సమావేశాలు, కార్యక్రమాలకు వినియోగిస్తూ వస్తున్నారు. మొత్తం 345 గజాల్లో 80 గజాల్లో భవనం ఉండగా, మిగిలిన స్థలాన్ని ఇంద్రనగర్ కాలనీవాసులు పెళ్లిళ్లు, శుభకార్యాలు తదితర సామాజిక కార్యక్రమాలకు ఉపయోగించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కొందరు వ్యక్తులు ఆ స్థలం తమదేనంటూ జేసీబీతో వచ్చి కబ్జా చేయడానికి ప్రయత్నించడంతో కాలనీవాసులు అప్రమత్తమై తీవ్రంగా నిరసన వ్యక్తం చేశారు. దళితుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించిన భూమిని అక్రమంగా కబ్జా చేయడానికి ప్రయత్నించడం అన్యాయమని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే స్పందించి ఆ స్థలానికి ప్రహరీ గోడ నిర్మించి భూమిని రక్షించాలని, కబ్జాకు ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవసరమైతే పోలీసులకు ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ ఘటనపై జరిగిన నిరసన కార్యక్రమంలో కాలనీవాసులు జీడిపల్లి శివ, రామకృష్ణ, యాదగిరి, లక్ష్మణ్, రావల్కోల్ మహేష్, నల్లవల్లి శ్రీను, మైపాల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లంపేటలో అక్రమ నిర్మాణాల అడ్డాగా మారిన మున్సిపాలిటీ

- లిఖితపూర్వక ఫిర్యాదులకూ చలనం లేదు
- టౌన్ ప్లానింగ్‌పై ప్రజల ఆగ్రహం



అనుమతులకు విరుద్ధంగా నిర్మిస్తున్న షెడ్డు

**మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 21):** ఎల్లంపేట మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని, వాటిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని మున్సిపల్ ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారుల్లో ఎలాంటి చలనం కనిపించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అక్రమ నిర్మాణాల నియంత్రణకు ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఉందా లేదా అన్న సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని జాతీయ రహదారి రేకుల భావి ప్రాంతంలో గృహ నిర్మాణ అనుమతులు తీసుకొని, వాటికి భిన్నంగా భారీ వాణిజ్య సముదాయానికి సంబంధించిన షెడ్‌ను నిర్మిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒక విధమైన అనుమతులు తీసుకొని మరో విధంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదు చేసినా సంబంధిత అధికారులు స్పందించకపోవడం గమనార్హమని ప్రజలు అంటున్నారు. అక్రమ నిర్మాణదారులతో టౌన్ ప్లానింగ్ అధికారులు కుమ్మక్కయ్యారని, దీని వల్ల మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయానికి భారీగా గండి పడుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారి స్పందించకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకొని అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే ప్రజా ఆందోళనకు దిగుతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# అన్నోజిగూడలో గాయత్రీ దేవి ఆలయ వార్షికోత్సవ పూజల ఆరంభం

### గోపూజ ధ్వజారోహణంతో భక్తిశ్రద్ధల నడుమ తొలి రోజు కార్యక్రమాలు





**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 21) :** జిహెచ్ఎంసి ఉప్పల్ జోన్ ఘట్‌కేసర్ సర్కిల్, పోచారం డివిజన్ పరిధి అన్నోజిగూడలోని గాయత్రీ దేవి ఆలయంలో 21వ వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. వేదపండితులు తత్వానంద మహర్షి ఆధ్వర్యంలో నిర్వహించిన తొలి రోజు పూజల్లో గోపూజ, ధ్వజారోహణం, సామూహిక కుంకుమార్చన, మహా నైవేద్య సమర్పణలు అత్యంత వైభవంగా జరిగాయి. ఉదయం నుంచే ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గాయత్రీ మాతను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వేదమంత్రోచ్ఛారణలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. ఈ పూజా కార్యక్రమాల్లో పోచారం మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అమ్మవారి కుంకుమార్చన కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి పరవశంతో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు నర్సింహారావు, ఘట్‌కేసర్ రైతు సహకార సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి, నాయకులు జితేందర్ నాయక్, కే.ఎం.రెడ్డి, సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ఎట్టల్ రెడ్డి, అల్వాల వెంకటేష్ గౌడ్, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, రఘురాం రెడ్డి, కార్తిక్ పంతులు, కౌశిక్ పంతులు, ప్రసాద్, ప్రమోద్, వేణుగోపాల్, రామ్మూర్తి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. పురోహితుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయాయని, వార్షికోత్సవ వేడుకలు రాబోయే రోజుల్లో కూడా ఘనంగా కొనసాగనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# రోడ్డు భద్రత పాటిస్తేనే ప్రాణాలకు రక్షణ

### వాహనదారులకు పోచారం ఐటీ కారిడార్ సీఐ రాజువర్మ హెచ్చరిక




**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 21) :** రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని పోచారం ఐటీ కారిడార్ సీఐ రాజువర్మ వాహనదారులకు సూచించారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా అరవై అలైవ్ 2026 కార్యక్రమం సందర్భంగా బుధవారం సాయంత్రం పోచారం ఐటీ కారిడార్ పోలీసు స్టేషన్ లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ట్రాఫిక్ నిబంధనలను లెక్కచేయకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుని కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ పెద్దను కోల్పోతే ఆ కుటుంబం పూర్తిగా చిన్నాభిన్నం అవుతుందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. మద్యం సేవించి లేదా సెల్?ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి నిర్లక్ష్యంతో వాహనదారులే కాకుండా అమాయక ప్రజలు సైతం ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించి రోడ్డు భద్రతకు సహకరించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎస్సైలు శివకృష్ణ, నాగేశ్వరరావు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్యాలండర్, డైరీ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే



**బొంరాస్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 21):** బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా క్యాలండర్, డైరీని సోషల్ మీడియా కొడంగల్ ఇంచార్జ్ నెహ్రూనాయక్ బుధవారం కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పని చేయాలని సూచించినట్లు నెహ్రూనాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు వంశీ, శరత్ గౌడ్, చెన్న కేశవులు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు

## క్రీడా మైదానం కోసం వినతి



**బొంరాస్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 21):** బొంరాస్‌పేట్‌లో క్రీడా మైదానం కోసం సర్పంచ్ కోవ్వూర్ వీరేశలింగం ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ పద్మావతికి వినతి పత్రం అందింఆచరు. క్రీడా మైదానం లేకపోవడంతో క్రీడాకారులు ఆటలు ఆడేందుకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కటికె శేఖర్, ఉప్పరి నరేందర్, యువకులు అశోక్, వెంకటయ్య, మోమిన్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## పాత గ్రంథాలయ భవనంలోకి పంచాయతీ కార్యాలయం





**బొంరాస్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 21):** బొంరాస్‌పేట్ గ్రామ పంచాయతీ పాత భవనం శిథిలావస్థలో ఉండటంతో పాత గ్రంథాలయ భవనంలోకి తాత్కాలికంగా గ్రామ సర్పంచ్ వీరేశలింగం, ఉపాధిహామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నర్సిములుగౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు. అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.